మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

# వనపర్తిపై 'మేఘా' మార్క్

◆ పేదల పెన్నిధిగా పేరు
◆ అవినీతి రహిత అభివృద్ధి
◆ ఆపదలో మేఘన్న అభయహస్తం
◆ ఇందిరమ్మ గృహప్రవేశాలకు పట్టు వస్త్రాలు
◆ పాలనలో తనదైన శైలిలో ముందుకు..
◆ జర్నలిస్టులకు భీమా




ఇందిరమ్మ గృహప్రవేశాలు చేసేవారికి పట్టు వస్త్రాలు అందిస్తున్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి (ఫైల్)

**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 10, ప్రభాతవార్త:** వనపర్తి రాజకీయాల్లో కొత్తదనం రంగులు అద్దుకుంటున్నది. వినూత్న పథకాలతో తనదైన శైలిలో ఎమ్మెల్యే అడుగులు వేస్తున్నారు. వనపర్తి నియోజకవర్గంలో అభివృద్ధి సంక్షేమాన్ని సమాంతరంగా ముందుకు సాగిస్తున్నారు. మేఘన్న అభయహస్తం, ఇందిరమ్మ ఇండ్లు కట్టుకొని నూతన గృహ ప్రవేశాలు చేసే వారికి పట్టు వస్త్రాలు అందించి ఆశీర్వదించడమే కాకుండా నిత్యం ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉన్న జర్నలిస్టలకు భీమా కల్పించేందుకు సిద్ధంగా ఉండడం లాంటి వినూత్న పథకాలు అమలు చేస్తూ కోట్ల రూపాయల అభివృద్ధి పనులతో వనపర్తిపై మేఘామార్క్ చూపిస్తున్న శాసనసభ్యుడు తూడి మేఘారెడ్డి.

వనపర్తి రాజకీయాలు ఇతర నియోజకవర్గాలతో పోలిస్తే ఒక ప్రత్యేకత ఉందని చెప్పవచ్చు. ఇక్కటి మొదటి ఎమ్మెల్యే పాత్రికేయుడు, ప్రముఖ పత్రికా సంపాదకుడు సురవరం ప్రతాపరెడ్డి కాగా గల్లీ నుండి ఢిల్లీ దాకా పలుకుబడి కలిగిన నేతలు ఈ ప్రాంతం నుండి ఎమ్మెల్యేలుగా, మంత్రులుగా పని చేశారు. సమితి అధ్యక్షునిగా ప్రస్థానం మొదలు పెట్టి రాజ్యసభ వరకు వెళ్లిన రావుల చంద్రశేఖర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నుండి రాజకీయాల్లో పనిచేసి ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసి మంత్రి వరకు ఎదిగిన జిల్లెల్ల చిన్నారెడ్డి, ప్రజా డాక్టర్‌గా గుర్తింపు పొంది ఎమ్మెల్యేగా పనిచేసిన డాక్టర్ బాలకిష్టయ్య తదితర నాయకులు ఇక్కడి నుండే ప్రాతినిథ్యం వహించారు. అలాగే తెలంగాణ ఉద్యమంలో గులాబి జెండాను ఎత్తుకొని టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుండి పనిచేసి మంత్రి స్థాయికి ఎదిగిన సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కూడా ఇక్కడి నుండే ప్రాతినిథ్యం వహించారు. సర్పంచ్ నుండి మండల స్థాయి నాయకుడైన మేఘారెడ్డి ఇంతకింతకు ఎదిగి యంగ్ డైనమిక్ లీడర్‌గా పేరు తెచ్చుకొని ఎమ్మెల్యేగా పోటీ పడి మేధావులకు సహితం ముచ్చెమటలు పట్టించి, అనిచివేతను, అక్రమాలను ఎదిరించి, ప్రజల్లోకి వెళ్లి ప్రజలచే జేజేలు కొట్టించుకున్నారు. వనపర్తి లో విద్యాభ్యాసం చేసిన రేవంత్‌రెడ్డి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కావడం, ఎమ్మెల్యేగా మెగారెడ్డి గెలు పొందడంతో ప్రజలకు మరింత సేవలందించే అవకాశంలభించింది. ఎమ్మెల్యేలతో, మంత్రులతో సఖ్యతగా ఉంటూ ముఖ్యమంత్రిని అభివృద్ధిపై అనేక సార్లు కలిసి నియోజకవర్గం కోసం కృషి చేస్తున్నారు. సొంత వ్యాపారాన్ని పక్కనపెట్టి ఎలాంటి స్వలాభాపేక్ష లేకుండా నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతూ ప్రజల మన్ననలను చూరగొంటున్నాడు.

**మేఘన్న అభయహస్తం :** వనపర్తి నియోజకవర్గంలో ఎవరు మృత్యువాత పడ్డా, అకాల మరణం చెందినా వారి దహన సంస్కారాలకు ఆయా కుటుంబాలకు కొంత ఆర్థిక సహాయాన్ని అందజేసి ఆయన తన దాతృత్వాన్ని చాటుకుంటారు. ఇటీవల కాలంలో సొంత వాళ్ళు మరణించిన కొందరు దహన సంస్కారాల నిమిత్తం కూడా ఖర్చు చేయ డానికి వెనకాడుతుంటారు. కానీ తన సొంత నిధులతో సర్పంచ్‌గా పని చేసిన నాటి నుండి నేడు ఎమ్మెల్యేగా నియోజకవర్గానికి మొత్తం మేఘన్న అభయహస్తం పథకాన్ని అమలు చేయడం ఆయన గొప్పతనానికి నిదర్శనం. -మిగతా4లో..




మాట్లాడుతున్న ఎంపీ డీకే అరుణ

# బీఆర్ఎస్, కాంగ్రెస్ అవినీతిలో అన్నదమ్ములు

◆ ప్రజల్ని మోసం చేయదంలో దొందు.. దొందే..
◆ ఏడాదిన్నర పాలనలో కాంగ్రెస్ ఏం చేయలేదు..
◆ కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి ఉంటే బీసీలకే 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి
◆ మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ
◆ మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలో స్థానిక సంస్థల సన్నాహక సమావేశం

**జడ్చర్ల, ఆగస్టు10, ప్రభాతవార్త:** ప్రజలను మోసం చేయడంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు ఒకటేనని పదేండ్లలో వారేం చేశారో ఏడాదిన్నరలో కాంగ్రెస్ కూడా అదే చేస్తుందని ఎంపీ డీకే అరుణ పేర్కొన్నారు. మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్లలోని ప్రేమ్ రంగాగార్డెన్స్ లో ఆదివారం స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న బిజెపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ, స్థానిక సంస్థల ఎన్నికల ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే రాంచంద్రారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా జడ్చర్ల నియోజకవర్గం పెద్దాయపల్లిలో నవోదయ ఏర్పాటుకు, జడ్చర్ల బైపాస్ కోసం కృషి చేసిన ఎంపీ అరుణమ్మను ఘనంగా సన్మానించారు. ఇచ్చిన ఏ మాటను నిలబెట్టుకోలేని బీఆర్ఎస్ గత పదేళ్లు మోసం చేస్తే.. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర పాలనలో కాంగ్రెస్ అదే బాటలో పోతోందని చెప్పారు. కాంగ్రెస్ నాయకులకు దమ్ముంటే.. చిత్తశుద్ధి ఉంటే 42శాతం రిజర్వేషన్ బీసీలకే అమలు చేయాలని, అది చేతగాక ఒక డమ్మీ తీర్మానం పంపి బిజెపి పైన నింద వేస్తామంటే చూస్తూ ఊరుకోమని తేల్చిచెప్పారు. కాంగ్రెస్ పార్టీకి దమ్ముంటే కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికలు వచ్చిన ప్రతి సారి ఇలా ఏదోటి చెప్పి అన్ని వర్గాల ప్రజలను మోసం చేయడం మీకు అలవాటే అనుభవం లేని రేవంత్ పాలనలో రాష్ట్రం అన్ని రకాలుగా నష్టపోయిందన్నారు. తాము చేసేదే.. చెప్తామని, ఇచ్చిన మాట నిలబెట్టుకునే పార్టీ బీజేపీ అని స్పష్టం చేశారు. అందుకే పదికాలాలపాటు రాజకీయాల్లో ఉండాలి అనుకునే వారు, బీజేపీ లోకి వస్తున్నారని, గువ్వల బాలరాజు రాకను తాము స్వాగిస్తున్నామన్నారు. ఇంకా చాలా మంది అదేబాటలో ఉంటారని తెలిపారు. ఈ దేశంలో ప్రజల విశ్వాసాన్ని చురగొన్న పార్టీ ఏదైనా ఉందంటే అది బీజేపీనే అన్నారు. తెలంగాణాలో ప్రత్యామ్నాయం బీజేపీనే అని ప్రజలు, రాజకీయ నాయకులు విశ్వశిస్తున్నారని పేర్కొన్నారు. గడప గడకు వెళ్లి బీజేపీ పథకాలను వివరించాలని, స్థానికంగా ఉన్న ప్రతి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామనే భరోసా కార్యకర్తలు కల్పించాలని, అలాంటి వారినే ప్రజలు ఎన్నుకుంటారని చెప్పారు. స్థానిక ఎన్నికల్లో ప్రజలు పార్టీలను చూడరని, నాయకుల పనితీరునే చూస్తారని చెప్పారు. గ్రామాల్లో స్థానిక సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలన్నారు. కేంద్రం ఒక ఎకరాకి ఏడాదిలో 22 వేల సబ్సిడీ కేంద్ర ప్రభుత్వమే ఇస్తోందని, టంచన్ గా రైతుల ఖాతాల్లో కిసాన్ సమ్మాన్ నిధులు వేస్తున్నామని, ధాన్యం కొనుగోలుకు అయ్యే ప్రతి రూపాయిని కేంద్ర ప్రభుత్వమే భరిస్తోందని, మహిళకు ముద్ర, కులవృతులకు విశ్వకర్మ లోన్స్ ఇస్తున్నామని ఇలాంటి ఎన్నో పథకాలను ప్రజలకు క్షుణ్ణంగా తెలుపాలన్నారు.

ప్రతి బీఆర్ఎస్ కార్యకర్తను కలవాలని, కాంగ్రెస్ అసంతృప్తిలను కలవాలని పార్టీ కేడర్‌కు ఎంపీ దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యురాలు పద్మజారెడ్డి, జిల్లా అధ్యక్షుడు పి శ్రీనివాస్‌రెడ్డి, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు బి సాహితీరెడ్డి, రాష్ట్ర నాయకుడు ముచ్చర్ల జనార్ధన్‌రెడ్డి, నియోజకవర్గ నాయకులు ఎద్ల బాలవర్ధన్‌గౌడ్, పట్టణాధ్యక్షుడు అమర్‌నాథ్‌గౌడ్, నాయకులు కిరణ్‌కుమార్‌రెడ్డి, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# ఓడిపోతామనే భయంతోనే కొత్త ఓటర్ల చేర్పు

▸▸ బీజేపీ కనుసన్నల్లోనే స్వతంత్ర వ్యవస్థలు
▸▸ డిజిటల్ ఓటర్ లిస్టు ఎందుకు ఇవ్వడం లేదు
▸▸ డీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే జి మధుసూదన్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 10, ప్రభాతవార్త:** బీజేపీ కనుసన్నల్లోనే దేశంలోని స్వతంత్ర వ్యవస్థలు నడుస్తున్నాయని డీసీసీ అధ్యక్షుడు, దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బెంగుళూర్ సెంట్రల్ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని అన్ని ఎగ్జిట్ పోల్స్ చెప్పాయని తెలిపారు. ఈ పార్లమెంట్ పరిధిలోని ఒక మహాదేవ్ పూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో జరిగిన ఓట్ల దొంగతనాన్ని ఆధారాలతో రాహుల్ గాంధీ బయటపెట్టినట్లు తెలిపారు. ఈ నియోజకవర్గంలో 100250 ఓట్లను చోరీ చేయడం జరిగించని, డుప్లికేట్ ఓటర్లు, ఫేక్ అడ్రస్‌తోపాటు పెద్ద ఎత్తున ఫామ్-6ను దుర్వినియోగం జరిగిన విషయాన్ని రాహుల్ గాంధీ ప్రజంటేషన్ ద్వారా మీడియా ముందు పెట్టారని, దీనిపై సమాధానం చెప్పాల్సిన ఎలక్షన్ కమిషన్ డిక్లరేషన్ ఇవ్వాలని కోరడం సరికాదన్నారు. డిజిటల్ ఓటర్ లిస్టు, సీసీ పుటేజ్ లు ఇవ్వాలని రాహుల్ గాంధీ కోరుతున్నా ఎలక్షన్ కమిషన్ ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఓట్ల దొంగతనం, ఫేక్ ఓట్ల ద్వారానే మూడోసారి బీజేపీ. అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. మహారాష్ట్రలో ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ కూటమికి మెజార్టీ సీట్లు వచ్చాయని, కాని అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతో బీజేపీ పార్టీ ఐదు నెలల్లో కోటి మంది కొత్త ఓటర్లను చేర్పించారనే ఆరోపణలు ఉన్నాయన్నారు. జనాభా కంటే ఎక్కువ ఓటర్లు ఉన్నారని అప్పట్లో పెద్ద ఎత్తున చర్చ జరిగిందన్నారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును దొంగతనానికి పాల్పడం దుర్మార్గమని అన్నారు. అంతకుముందు ప్రాజెక్టర్ ద్వారా రాహుల్ గాంధీ ప్రజంటేషన్ ను ఎమ్మెల్యే, ఇతర నాయకులు తిలకించారు. సమావేశంలో టీజీఎంఎప్సి చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కరి అనిత, మున్సిపల్ మాజీ చైర్మన్ ఆనంద్ గౌడ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, నాయకులు వినోద్ కుమార్, ఎన్ పి వెంకటేష్, జహీర్ అఖ్తర్, సిరాజ్ ఖాద్రీ, సీజే బెనహర్, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

# నన్ను క్షమించండి.. అవకాశవాదిని కాదు

● పేద ప్రజలను హక్కున్న చేర్చుకునేవాడిని..
● నా పోరాటం పేద ప్రజల అభ్యున్నతి కోసమే
● నేను సమన్య కార్యకర్తగా పనిచేస్తా
● అణగారిన వర్గాల అభివృద్ధి మోడీతోనే సాధ్యం
● నా ఆత్మీయులు చెప్పినందుకే బిజెపిలో చేరా...
● అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు


బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్‌రావుతో మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

**వంగూరు, ఆగస్టు 10 ప్రభాతవార్త:** నన్ను ఈ స్థాయికి తీసుకొచ్చి నాకు రాజకీయంగా జన్మనిచ్చినటువంటి నా అచ్చంపేట సోదర సోదరీమణులకు యువకులకు, మేధావులకు, పాత్రికేయ మిత్రులకు అదే విధంగా మహిళలకు, ప్రజా సంఘాలకు ప్రతి ఒక్కరికి నేను చేతులు జోడించి మీకు చెప్పకుండా రాజీనామా చేసినందుకు మన్నించాలని కోరుతున్నానని అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు కాషాయతీర్థం పుచ్చుకున్న తర్వాత మాట్లాడిన వాక్యాలు. నేను నా ఆత్మీయులతో ఒక్కరితో చర్చించిన, ప్లాన్ బీ సిద్ధంగా ఉంటుందని, బిఆర్ఎస్ పార్టీలో ఏ రకంగా క్యారెక్టర్ చేయాలి, ఏ రకంగా పార్టీ నుంచి పొగ పెట్టి పంపియాలని చూస్తారని నాకు తెలుసు. అందుకే నేను మీకు చెప్పకుండా పార్టీ మారినట్లు తెలిపారు. నేను ఈ కుటుంబంలో నా ప్రయాణాన్ని ఒక సామాన్య కార్యకర్తలాగా మొదలుపెడతా మీరు ఇచ్చేటువంటి ఆలోచన, సలహాలు సూచనలు తీసుకొని తెలంగాణ రాష్ట్రాన్ని కాపాడటం కోసం అవినీతి రహితమైనటువంటి పాలనను ప్రజలకు అందించాలని, మీరేదైతే ప్రయత్నం చేస్తున్నారో ఆ ప్రయత్నాన్ని ముందుకు తీసుకుపోయే విధంగా నేను పని చేస్తానని పేర్కొన్నారు. దాదాపుగా రెండు దశాబ్దాల పాటుగా అచ్చంపేట ఎమ్మెల్యేగా, ప్రభుత్వ విప్పుగా పనిచేసి చాలా ముఖ్యమైన కలిగినటువంటి కార్యకర్తగా నేను అక్కడ పనిచేసి మెప్పు పొందడం జరిగిందని తెలిపారు. నిన్న మొన్న అచ్చంపేట నియోజకవర్గంలో నిర్వహించిన బిఆర్ఎస్ సమావేశానికి బీఆర్ఎస్ ఆది నాయకులు రావాల్సి ఉండగా వారు రాకుండా ఉమ్మడి జిల్లా నాయకులను పంపించారు. వస్తే కచ్చితంగా మమ్మల్ని వెంటాడి వెంటాడుతుడనే భయంతో నా పెద్ద లీడర్లు కావాలని రాలేదని అన్నారు. తెలంగాణ వాదాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకు వెళ్లడానికి నేను సిద్ధంగా ఉన్నా బిల్లు పెట్టాలి, గర్జించాల్సింది పార్లమెంటులో అని నన్ను కొందరు రెచ్చగొట్టే మాట్లాడి ప్రోత్సహించే మాటలో నాకు తెలియదు కానీ వాటిని సిద్ధంగా ఒక కార్యకర్తలాగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పనిచేశాను. నాకు అచ్చంపేట ఎమ్మెల్యే టికెట్ ఇవ్వకుండా నాగర్ కర్నూల్ పార్లమెంట్‌టికెట్ ఇచ్చినాగర్‌కర్నూల్ పార్ల మెంటు పరిధిలో 7అసెంబ్లీ నియోజకవర్గాలు ఉంటే ఒక్క సెగ్మెంట్లో కూడా ఆస్కారం ఉన్న కేసీఆర్ ఒక్క ఎమ్మెల్యే ను నిలబెట్టకుండా విద్యార్థి నాయకులను, సంఘాల నాయకులను తాను పోటీ చేసిన దగ్గరకు తీసుకుపోయా డని ఆవేదన వ్యక్తం చేశారు. దేశాన్ని కాపాడాలంటే ప్రధానిమోడీ బలగాలనుమొహరించునట్లు యూనివర్సి టీ,రకరకాల సంఘాలను అక్కడికి తీసుకెళ్లి గెలుపొం దిండు. పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో సభలు పెట్టి ఉంటే 31 సంవత్సరాల వయసులోనే పార్లమెంటులో అడుగు పెట్టేవాడినని గుర్తు చేశారు. 2014 ఎన్నికలు వస్తే వచ్చిన తెలంగాణలో నవ్వేటోడి ముంగట జారి పడ్డట్టుగా ఉండొద్దుఅంటే అపారమైనటువంటి అనుభవం ఉంది తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి నాయకత్వం వహించిన కేసీఆర్ ఎన్నికల బహిరంగ సభలో ఇక్కడ కూడా ప్రస్తావన చేసినటువంటి మేనిఫెస్టోలో లేదు ప్రసం గాల్లో ఎన్నికల సమయం లేదు, మిగతా సందర్భాలలో ఏకగ్రీవంగా బిఆర్ఎస్ ఎంపీలు నిర్ణయం -మిగతా4లో..

## వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**నారాయణపేట ప్రతినిధి, ఆగస్టు 10 ప్రభాతవార్త:** భారీ వర్షాల నేపథ్యంలో నారాయణపేట జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ముఖ్యంగా పాఠశాలకి వెళ్లే విద్యార్థుల పట్ల తల్లి దండ్రులు అప్రమత్తంగా వ్యవహరించాలని చెట్ల కింద శిథిలవ్యవస్థ భవనాల సమీపంలో ఉండకూడదని కోరారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసిన ఫోన్ నెంబర్ 9154283913లకు అత్యవసర సమయంలో సమాచారం ఇవ్వాలని తెలిపారు.

## ఆహారం రుచిగా ఉందా..

◆ మెనూ ప్రకారం వడ్డిస్తున్నారా..
◆ విద్యార్థినులను అడిగి తెలుసుకున్న కలెక్టర్ విజయేంద్ర బోయి
◆ తిరుమలగిరిలోని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలను తనిఖీ చేసిన కలెక్టర్


విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 10,ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రం తిరుమలగిరిలోని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలను ఆదివారం జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తనిఖీ చేశారు. మధ్యాహ్నం విద్యార్థినిల కోసం వండిన ఆహారాన్ని పరిశీలించారు. మెనూ గురించి వాకబు చేశారు. ఆదివారం బగారా రైస్, చికెన్ పెడుతున్నట్లు తెలిపారు. వంట గదిని పరిశీలించారు. వంటగది పరిశుభ్రంగా లేకపోవడం గమనించి శుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. భోజనం చేయడానికి వచ్చిన విద్యార్థినులతో మాట్లాడారు. "మౌలిక వసతులు, ఆహారం ఎలా ఉంది? రుచికరంగానే ఉందా? రోజు మెనూ ప్రకారమే ఆహారం అందిస్తున్నారా? ఎలా చదువుతున్నారు? డిగ్రీ తర్వాత ఏం చేద్దామని అనుకుంటున్నారు విద్యార్థినులను అడిగి వారి ఆలోచనలు తెలుసుకున్నారు. 18 సంవత్సరాలు నిండిన వారు ఓటర్‌గా నమోదు చేసుకోవాలని సూచించారు.


భోజనాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

## ఎంజిఎల్ఐ కాలువ నిర్వహణ అడ్రస్ ఎక్కడ ?

● కాలువల నిర్వహణలో లోపించిన పర్యవేక్షణ
● సకాలంలో సాగునీరు అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులు


మండలంలోఎంజిఎల్ఐ కాలువల వెంట పేరుకు పోయిన చెట్ల పొదలు

**ఉప్పునుంతల, ఆగస్టు 10 ప్రభాతవార్త:** మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం కింద నీరు విడుదల చేశారు కానీ నిర్వహణ కరువైంది. మండలంలో కాలువల వెంట చెట్ల పొదలు పెరిగి నీరు సాఫీగా వెళ్లడం లేదు. నీరు సాఫీగా వెళ్లకపోవడంతో మధ్య మధ్యన తెగిపోయి వ్యవసాయ పొలాలకు నీరు పారుతుంది. ఎంజిఎల్ఐ కాల్వల నిర్వహణ అధికారులు ఎవరో తెలియక రైతులు అయోమయంలో పడ్డారు. అసలు మండలంలో ఉన్న మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం కింద సాగుతున్న సాగునీరుపై పర్యవేక్షణ పూర్తిగా లోపించింది. దీంతో సాగునీరు సకాలంలో అందక రైతులు ఎంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని ఉప్పునుంతల మండలంలో కొనసాగుతున్న మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం కాలువల నిర్వహణ బాధ్యతలు అప్పగించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## రుద్ర సముద్రంలో అంబేద్కర్ విగ్రహం ఎదుట ధర్నా

◆ పోలీసుల నిర్లక్ష్యం వల్లే మరోసారి విగ్రహంపై దాడి
◆ మంత్రి నియోజకవర్గంలో అంబేద్కర్ విగ్రహం ధ్వంసమైతే స్పందించరా..?
◆ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను అరెస్టు చేయాలి
◆ నూతన విగ్రహాన్ని ప్రభుత్వ ఖర్చులతోనే ఏర్పాటు చేయాలి
◆ ప్రజాసంఘాల నాయకులు


ధర్నా నిర్వహిస్తున్న దృశ్యం


డా.అంబేద్కర్ విగ్రహం ధ్వంసం చేసిన దుండగులు

**మక్తల్ టౌన్, ఆగస్టు 10 ప్రభాతవార్త :** రుద్ర సముద్రం గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేయాలని అంబేద్కర్ విగ్రహం ముందు ప్రజలు, ప్రజాసంఘాల నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి మానవ హక్కుల కార్యకర్త మద్ది లేటి మాట్లాడుతూ ఈ గ్రామంలో అంబేద్కర్‌పై దాడి చేయడం ఇది మూడోసారి అని గతంలో దాడి చేసినప్పుడు పోలీసులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని అన్నారు. గతంలో ఫిర్యాదు చేసినప్పుడే విషయాన్ని సీరియస్‌గా తీసుకొని పట్టించుకోని ఉంటే ఈ రోజు మళ్లీ దాడి జరిగేది కాదు. పోలీసుల నిర్లక్ష్యం వల్ల గ్రామాల్లో అరాచక శక్తుల ఆగడాలు పెరిగిపోతున్నాయని దీనికి నైతిక బాధ్యత పోలీసులే వహించాలని డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు జీర్ఫల్ నగేష్ మాట్లాడుతూ కొంతమంది ఉన్మాదులు ప్రజల మధ్య చిచ్చు పెడుతూ, రెచ్చగొట్టే చర్యలు చేపడుతూ ఉన్నారు. ఇలాంటి ఉన్మాదులను చూసి చూడనట్లు వదిలిపెడితే ప్రజల మధ్య తీవ్రమైన ఘర్షణలు ఏర్పడతాయి. ఈ ఉన్మాదులపై విచారణ చేపట్టి వెంటనే కేసులు నమోదు చేసి జైలుకు పంపాలని డిమాండ్ చేస్తున్నాము. మంత్రి సొంత నియోజకవర్గంలో అంబేద్కర్ విగ్రహం ధ్వంసం చేసిన ఈనాటి కూడా స్పందించకపోవడం హాస్యాస్పదంగా ఉంది. నిత్యం అంబేద్కర్ నాకు స్ఫూర్తి అంటున్నా మంత్రి అంబేద్కర్ విగ్రహ ధ్వంసం సంఘటన పై ఇప్పటికైనా స్పందించాలని కోరారు. అంబేద్కర్ యువజన సంఘం రుద్ర సముద్రం అధ్యక్షులు ఎద్దుల రాములు మాట్లాడుతూ ధ్వంసం చేసిన విగ్రహాన్ని ఇంకా అవమానకర పద్ధతిలోనే అలాగే ఉంచడం సరైనది -మిగతా4లో..

## ఎంపికి భూ నిర్వాసితుల వినతి



ఎంపి డికె అరుణకు వినతి పత్రం సమర్పిస్తున్న దృశ్యం

**ఊట్కూర్, ఆగస్టు 10 ప్రభాతవార్త:** నారాయణపేట, కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భాగంగా ముంపుకు గురవుతున్న భూములకు తగిననష్ట పరిహారం, చెల్లించాలని ఊట్కూర్ మండలం, దంతనపల్లి శివారులో ఉన్నటువంటి చిన్నకారు, సన్నకారు, రైతులందరికి ప్రస్తుతం జిల్లాలో అమలవుతున్న కొడంగల్ ఎత్తిపోతల పథకం కింద పైప్ లైన్, కాలువలు ఎఫ్‌టీఎల్,స్థాయిలో నీరు నిల్వ ఉంచే విధంగా ప్రణాళికలు జరుగుతున్నాయి. ఈ పనుల కారణంగా దంతన్ పల్లి శివారులో సుమారు400 ఎకరాల వ్యవసాయ భూములు. ముంపుకు గురై, ప్రభుత్వ స్వాధీనానికి వస్తున్నాయి. ఈ భూములే మా కుటుంబలకు ప్రధాన జీవనదారం ఇప్పటికే పరిమిత భూములపై కష్ట పడి సాగు చేస్తున్న మేము ఈ భూములు కోల్పోతే పూర్తి జీవనోపాధి కోల్పోతాము. ప్రస్తుతం మా గ్రామ పరిధిలో వ్యవసాయ భూముల మార్కెట్ విలువ ఎకరాకు రూ.50 లక్షలు నుండి రూ.1కోటి వరకు పలుకుతుంది. అయితే అధికారులు,పాత రిజిస్ట్రేషన్ విలువల ఆధారంగా నష్టపరిహారం చెల్లించనున్నట్లుగా అధికారులు చెబుతున్నారు.ఇది మాకు తీవ్రఅన్యాయం జరుగుతుంది. అందువల్ల ప్రస్తుత మార్కెట్ విలువ ఆధారంగా ఎకరాకు రూ.60 లక్షల నష్టపరిహారం చెల్లించాల్సిందిగా భూ నిర్వాసితులు డీకే అరుణకు వినతి పత్ర రూపంలో ఎం.భాస్కర్, ఎం.సురేందర్ రెడ్డి, మోట్కర్ తరుణ్, మోట్కర్ రాంరెడ్డి,వడ్ల మోనప్ప కాత్రేవుపల్లి, కాచ్వర్ రైతులు అందజేశారు.

## ఎమ్మెల్యే దృష్టికి ఉపాధ్యాయుల సమస్యలు

- **సమస్యలు కచ్చితంగా పరిష్కారం చేస్తాం**
- **విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి : వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**



**పెబ్బేరు, ఆగస్టు10 ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న పలు సమస్యలపై పిఆర్‌టియు, టిఆర్‌టియు,పిఆర్‌టియు టిఎస్ మిగతా ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఆదివారం రోజు విశ్రాంత ఉద్యోగుల సంఘము మండల అధ్యక్షులు రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు గుండ్రాతి ఎల్లన్న గౌడ్ నివాసంలో ఏర్పాటు చేసిన బేటీలో పాల్గొని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి దృష్టికి,ఉపాధ్యాయుల పెండింగ్ బకాయిల చెల్లింపు, ఉపాధ్యాయుల హెల్త్ స్కీమ్, విద్యార్థులకు పాఠ్య పుస్తకాలతో పాటుగా స్కూల్ బ్యాగ్ లు అందచేయాలని,పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణం మధ్యాహ్న భోజన పథకం కార్మికుల జీత, భత్యాల పెంపు తదితర ప్రధాన అంశాలను, సంఘాల నాయకులు ఎమ్మెల్యే దృష్టికితీసుకు వచ్చారు.అందుకు సానుకులనగా స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ కచ్చితంగా పై సమస్యలు పరిష్కారం చేస్తామని,విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం ప్రధానోపాధ్యా యునిగా రిటైర్డ్ అయి 25 సంవత్సరాలు పూర్తి చేసుకు న్న సందర్భంగా ఎమ్మెల్యే గుండ్రాతి ఎల్లన్న గౌడ్,శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఈశ్వర్ రెడ్డి,నరసింహ గౌడ్,దుర్గా ప్రసాద్, ఖాజా మైనద్దీన్, శివ శంకర్ యాదవ్, రాఘవేందర్‌రెడ్డిదయానంద్,చిన్న రాముడు,బాషా, జి.రవి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీనివాస్ నాయక్ జన్మదిన వేడుకలు

**రాజాపూర్, ఆగస్టు10 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీ సభ్యులు సునీత శ్రీనివాస్ నాయక్ జన్మదిన వేడుకలు ఆదివారం రాజాపూర్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మాతృమూర్తి జనంపల్లి శశికళ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రాజాపూర్ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన పార్టీ నాయకులు కార్యకర్తలు శాలువాలతో ఘనంగా సన్మానించి కేకు తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జన్మదిన వేడుకలకు విచ్చేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. తన జన్మదిన మహోత్సవంలో పాల్గొని విజయవంతం చేసిన ప్రతి కార్యకర్తకు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు విస్లావత్ శ్రీనివాస్ నాయక్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## వడ్డెర సంఘం నూతన జాతీయ అధ్యక్షునికి ఘన సన్మానం



**పెబ్బేరు, ఆగస్టు 10 ప్రభాతవార్త:** పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని ఆనంద్ భవన్ దగ్గర నూతనంగా ఎన్నుకోబడిన వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షులు పీట్ల శ్రీధర్ అలాగే తెలంగాణ వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు వల్లెపు శివ కుమార్,యువత అధ్యక్షుడు వేముల భరత్‌లను జాతీయ వడ్డెర సంఘం ఉపాధ్యక్షులు వడ్డె ఈశ్వర్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్డె రమేష్ లు ఘనంగా సన్మానించడం జరిగింది. వడ్డే ఈశ్వర్ మాట్లాడుతూ కుల సంఘాన్ని ఎస్టి జాబితాల్లో కలిపే విధంగా అందరూ కృషి చేయాలని అలాగే కుల వృత్తిలో గాయ పడిన వారికి, కుల వృత్తి చేస్తూ ప్రాణాలు కోల్పోయిన వారికి ఆదుకోవాలని, ఎలాంటి ఎగ్జామ్స్ లేకుండా గురుకులాల్లో వడ్డెర పిల్లలకు అడ్మిషన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమం లో జాతీయ వడ్డెర సంఘం నాయకులు రూపానీ లోకనాదం, పీట్ల గోపాల్, శివరాత్రి ఎల్లయ్య, వంటిపులి బాబు, గండికోట యాదయ్య, వల్లెపు గణేష్, దండుగుల శేఖర్, దండుగుల స్వామి, గొల్పెం యాదగిరి, వల్లేపు గిరీష్, చేవెళ్ల నాయకులుధ్యారంగుల రామచంద్రం, జరిపేటి రాజు, ముద్దంగుల ఆంజనేయులు, మక్కల శంకర్, మక్కల మహేందర్, పల్లపు లక్ష్మణ్, బండారి షణ్ముక్, తన్నీరు ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ యూత్ క్లబ్ నూతన అధ్యక్షునిగా సేవకుల రాకేష్,ఉపాధ్యక్షులుగా వనపర్తి భాను



భగత్ సింగ్ యూత్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు

**రాజాపూర్, ఆగస్టు 10 ప్రభాతవార్త :** రాజాపూర్ మండల కేంద్రంలోని శ్రీ శివ సీతారామాంజనేయ స్వామి సన్నిధిలో ఆదివారం భగత్ సింగ్ యూత్ క్లబ్ నూతన అధ్యక్ష కార్యదర్శులను ఎన్నుకున్నారు. క్లబ్ నూతన అధ్యక్షునిగా సేవకుల రాకేష్, ఉపాధ్యక్షులుగా వనపర్తి భాను, ప్రధాన కార్యదర్శిగా వనపర్తి ప్రియాన్ష్‌లను ఎన్నుకున్నట్లు క్లబ్ సభ్యులు పేర్కొన్నారు. అధ్యక్ష కార్యదర్శులతో పాటు మరి కొంతమందిని కార్యవర్గ సభ్యులుగా, కోశాధికారిగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ.. తమపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. భగత్ సింగ్ యూత్ క్లబ్ అభ్యున్నతి కోసం తమ వంతు కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

## రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలి

**లింగాల, ఆగస్టు 10 ప్రభాతవార్త:** నూతనంగా పట్టాదారు పాసుపుస్తకాలు పొందిన రైతులు రైతు భీమాకు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి అనిల్ అన్నారు. జూన్ 05,2025 నాటికి భూభారతిలో డిజిటల్ సంతకంతో పాసుపుస్తకాలు పొందిన రైతులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. రైతులు 18 సంవత్సరాల నుంచి 59 సంవత్సరాల వరకు మాత్రమే అర్హులు తెలిపారు. రైతుభీమా దరఖాస్తు ఫారంతో పాటు రైతు పట్టాదారు పాసుపుస్తకం జీరాక్స్,ఆధార్,నామినీ ఆధార్ కార్డు జీరాక్స్ జత పరిచి వ్యవసాయ విస్తరణ అధికారులకు ఇవ్వాలన్నారు. రైతులు వచ్చి స్వయంగా వచ్చి సంతకం చేసి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. రైతు బీమాకు చివరి తేది ఈ నెల 13 తారీఖు వరకు ఉందని తెలిపారు. అర్హులైన రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## చికిత్స పొందుతూ జూనియర్ లైన్‌మెన్ మృతి

**భూత్పూర్.ఆగస్టు 10,ప్రభాతవార్త :** వారం రోజుల క్రితం బైక్ అదుపు తప్పి తీవ్రగాయాల పాలై ఆసుపత్రిలో చికిత్స పొందూ ఆదివారం మధ్యాహ్నం జూనియర్ లైన్‌మెన్ దొండమోని రాములు ఆసుపత్రిలో మృతి చెందినట్లు భూత్పూర్ పోలీస్ ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు.ఎస్సై తెల్పిన వివరాల ప్రకారం తాడూరు మండలం సిరసవాడకు చెందిన జూనియర్ లైన్‌మెన్ దొండమోని రాములు(45) ఈ నెల 4న రాత్రి డ్యూటీ ముగించుకుని బైక్‌పై వస్తుండగా భూత్పూర్ మండలం వెల్కిచర్లకు సమీపంలోని భట్టుపల్లి ఏవీఆర్ కాలనీ వద్ద బైక్ అదుపు తప్పి బోల్తా పడగా,రాములు తలకు బలమైన గాయాలయ్యాయి.చికిత్స నిమిత్తం రాములును ఆసుపత్రిలో చేర్పించగా,చికిత్స పొందూ ఆదివారం మధ్యాహ్నం ఆసుపత్రిలో మరిణించాడు,ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

# కొండలు మాయం..గుట్టలు నేటమట్టం

**భూత్పూర్,ఆగస్టు 10,ప్రభాతవార్త :** భూకాసురుల అక్రమార్జనకు వాగులు,వంకలే కాదు..కొండలు,గుట్టలు కూడా సరిపోవడంలేదు. ధనార్జనే ధ్యేయంగా పెట్టుకున్న కొందరక్రమార్కులు, భూకాసురులు కొండల్ని పిండి చేస్తూ అక్రమార్జనకు పాల్పడుతున్నారు .భూత్పూర్,అమిస్తాపూర్‌లతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో భూకాసురులు ఇసుక,మట్టి,మొరం అక్రమ వ్యాపారాలను కుటీర పరిశ్రమగా మలుచుకుని తమ వ్యాపారాల్ని మూడు పువ్వులు ఆరుకాయలుగా పండించుకుంటున్నారు.వీరు ఇసుక కోసం వాగుల్ని తోడేస్తూ,భూగర్భజలాలు లేకుండా చేస్తున్నారు.ఇసుకను తోడేసిన అనంతరం మట్టిని తరలిస్తూ ఫిల్టర్లనేర్పాటు చేసుకుని కృత్రిమ ఇసుకను తయారు చేసుకుని అక్రమంగా వందల సంఖ్యలో టిప్పర్లు,బెంజీలు,ట్రాక్టర్లలో రాత్రిళ్లు తరలిస్తూరు.లక్షలు గడిస్తున్నారని స్థానికులు పలువురుపెదవి విరుస్తున్నారు. భూత్పూర్ పట్టణంలోని నల్లగుట్ట తండా,రూరల్ పరిధిలోని పాత మొల్గర,కప్పెట,తాటికొండ,కరివెన,తాటిపర్తి,రావులపల్లి,సిద్దయ్యపల్లిలలో ఇసుక స్థావరాలున్నాయి.ఈ గ్రామాల్లో ఇసుక దందా కొందరి ఇంటి కుటీర పరిశ్రమగా మారిందనే ఆరోపణలు ఉన్నాయి.ఇక్కడినుంచి మహబూబ్‌నగర్,హైదరాబాద్‌లతోపాటు పొరుగు మండలాలు,ప్రాంతాలకు టిప్పర్లు,బెంజీలలో రాత్రి వేళల్లో అక్రమంగా తరలిస్తున్నట్లు స్థానికులు పేర్కొంటున్నారు.

**మట్టి,మొరం కోసం కొండలు పిండి,గుట్టలు నేలమట్టం :** వర్షాకాలంలో కాలువలు,వాగులు,వంకలు నిండి నీరు పారుతున్న నేపథ్యంలో ఇసుకను తీయడం కొంత కష్టమని భావిస్తున్న భూకాసురులు ప్రస్తుతం మట్టి,మొరంలపై పడ్డారు.వందల సంఖ్యలో ట్రిప్పులు కొడుతూ లక్షలు గడిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.వీరి ధనార్జన కోసం ప్రకృతి సహజసిద్ధమైన గుట్టలు, కొండల్ని పిండి చేస్తూ వాటిని నేల మట్టం చేసి వాటి రూపురేఖల్ని మార్చేస్తున్నారు.భూత్పూర్ పరిధిలోని నక్కలబండ తండా, నల్ల గుట్టతండా, సిద్దయ్యపల్లి, పిల్లిగుండ్ల తండా, వాల్య తండాల లోను,మండల పరిధిలోని కొత్తమొల్గరకు సమీపంలో ఉన్న మూర్తయ్యగట్టు,తాటికొండకు సమీపంలోని అల్లీపూర్ గుట్టల్ని అక్రమార్జన కోసం గుట్టలు,కొండల్ని పిండిచేస్తూ వాటిని నేల మట్టం చేస్తూ జేబులు నింపుకుంటున్నారన్న ఆరోపణలు స్థానికుల నుంచి బాహాటంగా వినవస్తున్నాయి.మట్టి,మొరంలను రాత్రిళ్ల అక్రమంగా మండలేతర ప్రాంతాలు,పట్టణాలకు తరలిస్తూ అక్రమార్జనకు పాల్పడుతున్నారనే విమర్శలు లేకపోలేవు.మట్టిని తరలించాలంటే మైనింగ్,రెవెన్యూ,పోలీస్‌శాఖల అనుమతి తప్పనిసరి కాగా,ఇవేవి పట్టించుకోకుండా ధనార్జనే ధేయంగా పెట్టుకున్న భూకాసురులు ప్రభుత్వానికి రాయల్టీ కట్టకుండా అక్రమార్జనకు పాటుపడుతున్నారన్న ఆరోపణలు వినవస్తున్నాయి.ఒక్క భూత్పూర్,కప్పెటల నుంచి అనునిత్యం రాత్రిళ్ల వందల సంఖ్యలో టిప్పర్లు,బెంజీలు,ట్రాక్టర్లు నడుస్తున్నా పట్టించుకునే నాథుడే లేడని పలువురు ఆరోపిస్తున్నారు.సంబంధిత శాఖల అధికారులకు ముడుపులు చెల్లిస్తూ తమ అక్రమ వ్యాపారానికి శ్రీకారం చుడుతున్నారన్న ఆరోపణలు వినవస్తున్నాయి.ఇకనైన సంబంధిత పోలీస్, రెవెన్యూ,మైనింగ్ అధికారులు స్పందించి అక్రమ వ్యాపారులపై కొరఢా ఝుళిపించాల్సిన అవసరమెంతైనా ఉందని పలువురు తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



మూర్తయ్యగుట్టపై కొండను పిండిచేస్తున్న పొక్లేన్



కొత్తమొల్గర మూర్తయ్యగుట్టను నేలమట్టం చేస్తున్న దృశ్యం



అమిస్తాపూర్ వాగులో పొక్లేన్‌తో మట్టిని తవ్వుతున్న దృశ్యం

# గ్రామాన్ని అభివృద్ధి చేసే బాధ్యత నాది

### స్థానిక సంస్థల్లో బిజెపిని గెలిపించండి : పాలమూరు ఎంపీ డీకే అరుణ



శ్రీరంగనాయక స్వామి ఆలయ ముఖద్వారాన్ని ప్రారంభిస్తున్న ఎంపి డికె అరుణ



**దేవరకద్ర, ఆగస్టు10, ప్రభాతవార్త:** స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి పార్టీని గెలిపించాలని, గ్రామాన్ని అభివృద్ధి చేసే బాధ్యత నేనుతీసుకుంటానని పాలమూరు పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణ అన్నారు. ఆదివారం దేవరకద్ర మండలం వెంకటాయపల్లి గ్రామంలో వెలసిన శ్రీ రంగనాయక స్వామి ఆలయ ముఖద్వారాన్ని స్థానిక బిజెపి నేతలతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో చత్రపతి శివాజీ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ నిర్వహించి, వెంకటాయపల్లి గుట్టపై వెలసిన శ్రీరంగ నాయక స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయఅధికారులు, గ్రామస్తులు ఆమెను శాలువతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా గ్రామస్తులు స్థానిక బిజెపి నాయకులు గ్రామ అభివృద్ధికి పలు ప్రతిపాదనలతో కూడిన వినతి పత్రం అందజేయగా ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ బిజెపి పార్టీని రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. గ్రామాన్ని అభివృద్ధి చేసే బాధ్యత నేను తీసుకుంటానని వెంకటాయపల్లి గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాలమూరు పార్లమెంట్ కన్వీనర్ డోకూర్ పవన్ కుమార్ రెడ్డి, దేవరకద్ర బిజెపి నియోజకవర్గ ఇంచార్జ్ కొండ ప్రశాంత్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కార్యదర్శికొత్త కాపునారాయణరెడ్డి, మండల అధ్యక్షుడు కృష్ణంరాజు, ఓబిసి కార్యవర్గ సభ్యులు దేవన్నసాగర్, ముఖద్వార దాత రోజా రఘుపతి సాగర్, చత్రపతి శివాజీ విగ్రహాదాత మధుగౌడ్, కొండ అనిల్ కుమార్ ,ప్రభుసాగర్, నరసింహసాగర్, బిజెపి నాయకులు, గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# భారత సైన్యంలో యాదవ రెజిమెంటు ఏర్పాటు చేయాలి

- **తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకట్ నరసయ్య యాదవ్**
- **తెలంగాణలో ప్రవేశించిన రేసింగ్ లా కలశ యాత్ర..**



పట్టణంలోకి చేరిన కలశ యాత్ర

**నారాయణపేట ప్రతినిధి,ఆగస్టు 10 ప్రభాతవార్త:** భారత సైన్యంలో యాదవ రెజిమెంటల్ ఏర్పాటు చేయాలని అఖిల భారత యాదవ మహాసభతెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకట్ నరసయ్య యాదవ్ భారత ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం నారాయణపేట అంబేద్కర్ చౌరస్తాలో జరిగిన రేజింగ్ లా కలశ యాత్ర సందర్భంగా జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతు పట్టణంలోని ఏప్రిల్ 13వ తేదీ నాడు బీహార్ రాష్ట్రంలోని చాప్రా పట్టణం నుంచి, రేసింగ్ లా రాజ్ కలశ యాత్ర ప్రారంభమైందని, బీహార్, ఝార్ఖండ్, పశ్చిమబెంగాల్, చతిస్‌ఘడ్, ఒడిస్సా, ఆంధ్ర ప్రదేశ్, తమిళనాడు, కర్ణాటకలో యాత్ర కొనసాగిస్తూ నేడు తెలంగాణ రాష్ట్రంలోని నారాయణపేట పట్టణంలోకి ప్రవేశించిందని అన్నారు. దేశవ్యాప్తంగా ఈ యాత్ర కొనసాగి నవంబర్ 18వ తేదీన న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర ముగుస్తుందని అన్నారు.గతంలో ఆహిర్ రెజిమెంటు అనే ఒక బెటాలియన్ భారత ప్రభుత్వంలో పని చేస్తుండేదని 1962, నవంబర్ 18న లడక్‌లోని రేజంగ్ లాలో యుద్ధం జరిగినప్పుడు 13వ కుమావాన్ రెజిమెంట్‌కు చెందిన 120 మంది ఆహిర్ జవాన్లు వేలాదిమంది చైనా సైనికులను ఎదుర్కొన్నారని కానీ గుండెల నిండా అపరిమితమైన ధైర్యం చివరి గుండు వరకు చివరి శ్వాస వరకు పోరాడరాని ఆ బీకర యుద్ధ పోరాటంలో 114 మంది యాదవ అహిర్ జవాన్లు దేశం కోసం వీరమరణం పొందాలని అన్నారు, ఆనాటి పోరాటంలో మేజర్ శైతాన్ షింగ్ ప్రాతినిథ్యం వహించారని, యాదవ రెజిమెంటల్ బెటాలియన్ లో పనిచేస్తున్న మన అహిర్ 120 మంది జవాన్లు వీరమరణం పొందినందున ఆనాటి కాశ్మీర్లోని లడక్ లో ఖిఅహిర్ ధామ్ అనే స్మారక స్థూపాన్ని వారి త్యాగాన్ని ప్రపంచానికి చాటి చెప్పేందుకు ఆనాటి ప్రభుత్వం నిర్మించిందని అన్నారు. జాట్లకు,రాజపుతులకు వారి పేరుల మీద రెజిమెంట్లు ఉన్నాయి కానీ దేశం కొరకు ప్రాణత్యాగం చేసి వేలాదిమంది వీరమరణం పొందిన యాదవులకు రెజిమెంటల్ లేకపోవడం దురదృష్టకరమని అన్నారు.భారత సైన్యంలో తిరిగి ఖిఅహిర్ రేజిమెంట్‌ఖిఖీ చేయాలని గత 40 సంవత్సరాలుగా అఖిల భారత యాదవ మహాసభ పోరాడుతూనే ఉందని అన్నారు. దేశం కోసం ఇంత గొప్పగా త్యాగం చేసిన యాదవ సైనికులకు గుర్తింపు లభించిందా అని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.మనమంతా ముందు భారతీయులమనిఅందరి గుర్తించుకోవాలని యువతకు ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మాజీ సైనికుల కన్వీనర్ జక్కుల శ్రీనివాస్ యాదవ్, జిల్లా అఖిల భారత యాదవ మహాసభ అధ్యక్షుడు కాంట్రాక్టర్ బాలప్ప యాదవ్, యాదవ సంఘం నాయకులు రఘువీర్ యాదవ్, సత్య యాదవ్, యాదగిరి పటేల్, మన్నె బస్వరాజ యాదవ్, తిరుపతి యాదవ్, సొట రాములు యాదవ్, గోపాల్ యాదవ్, గీతాంజలి వెంకటయ్య యాదవ్, నర్సింలు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42శాతం రిజర్వేషన్లు వెంటనే అమలు చేయాలి

- **సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గం పర్వతాలు**



మాట్లాడుతున్న సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గం పర్వతాలు

**వంగూరు, ఆగస్టు 10 ప్రభాతవార్త:** పార్లమెంటులో బిల్లు పెట్టి అమలు చేయాలని కేంద్ర బిజెపి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ వంగూరు సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గం పర్వతాలు హాజరై మాట్లడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఆమోదింప చేస్తూ రాష్ట్ర శాసనసభలో సభ్యులను కేంద్ర ప్రభుత్వానికి పంపిస్తే రాష్ట్రపతి ఆమోద బిల్లును పెండింగ్లో ఉంచడం సరైంది కాదని అన్నారు. తెలంగాణ రాష్ట్రం నుండి 8మంది బిజెపి ఎంపీలు ఉండి,ముస్లింలు 10 శాతం తెలంగాణలో రిజర్వేషన్లు కల్పిస్తున్నామన్నామని తప్పుడు సంకేతాలను పంపిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న బిజెపి ఎంపీలు వెంటనే రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా బిజెపి పరిపాలిస్తున్న రాష్ట్రాలలో 42 శాతం వెనుకబడిన మైనార్టీ దూదేకుల, పకీరు, లాంటి వాళ్ళను చేరుస్తూ 42 రిజర్వేషన్లను అమలు చేయడం జరుగుతుంది కానీ తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 రిజర్వేషన్లను బిజెపి ప్రభుత్వం ఎందుకు అడ్డుకుంటుందని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42శాతం రిజర్వేషన్లు వెంటనే అమలు చేయాలని కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి పోరాటాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింత ఆంజనేయులు, మండల కమిటీ కార్యదర్శి బి బాలస్వామి, మండల కమిటీ సభ్యులు బి.శివరాములు, చింత భీమరాజు, రైతు సంఘం నాయకులు వాడ్యాల లక్ష్మయ్య, కార్మికుల నాయకులు పులిజాల శ్రీను, సిఐటి నాయకులు పరుశురాములు,కేశవులు, మైనార్టీ నాయకులు సుల్తాన్, వంగూరు శాఖ కార్యదర్శి బాల్ లింగయ్య పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ పాఠశాల మంజూరు

**ఎంపీకి కృతజ్ఞతలు తెలిపిన బిజెపి మండల అధ్యక్షులు ఆనంద్**



**రాజాపూర్, ఆగస్టు10 ప్రభాతవార్త:** జవహర్ నవోదయ ఇంటిగ్రేటెడ్ పాఠశాల మంజూరు కోసం మహబూబ్‌నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణమ్మ కృషి అమోఘమని బిజెపి రాజాపూర్ మండల అధ్యక్షులు కాటేపాగ ఆనంద్ పేర్కొన్నారు. ఆదివారం ఈ మేరకు ఆనంద్ మాట్లాడుతూ జడ్చర్ల నియోజకవర్గం బాలానగర్ మండలం పెద్దాయపల్లి గ్రామ శివారులో దాదాపు 20 ఎకరాల్లో ఈ ఇంటిగ్రేటెడ్ పాఠశాల ఏర్పాటు కావడంతో జడ్చర్ల నియోజకవర్గం విద్యాపరంగా మరింత అభివృద్ధికి నోచుకోనుందని అన్నారు. ఎంపీ డీకేఅరుణ, స్థానిక శాసన సభ్యులు జనంపల్లి అనిరుధ్‌రెడ్డి కృషితో కేంద్ర ప్రభుత్వం బాలా నగర్ మండలంలో పాఠశాల మంజూరు చేయడం సంతోషించదగ్గ విషయమని ఈ సందర్భంగా బిజెపి రాజాపూర్ మండల అధ్యక్షులు కాటేపాగ ఆనంద్ హర్షం వ్యక్తం చేశారు.

### కులం పేరుతో దూషించిన వ్యక్తిపై

## పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

**ఊట్కూర్, ఆగస్టు 10 ప్రభాతవార్త:** కులం పేరుతో దూషించిన వ్యక్తిపై కేసు నమోదు చేయాలని ఊట్కూర్ మండల నాయీ బ్రాహ్మణ సంఘం సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. జిల్లాకు చెందిన వాట్సప్ గ్రూపులో తమ కులానికి చెందిన రామస్వామిని కోడ్ చేస్తూ కోటకొండకు చెందిన కావలి వెంకటేష్ ఓ అసభ్యకరమైన సామెతను వాడి తమ కులాన్ని అవహేళన చేశాడనిఫిర్యాదులో పేర్కొన్నారు.ఇలా కులాన్ని దూషించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కే. తారకృష్ణ కే.రమేష్, పవన్ కుమార్, హరీష్ లు ఊట్కూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

## సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోవద్దు

**లోన్ ఆప్స్ ద్వారా అప్పు.. మీ ప్రాణాలకు ముప్పు**

**సైబర్ నేరగాళ్లు డబ్బు దోచేస్తే వెంటనే 1930కి లేదా 100కి కాల్ చేయండి : జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్**




**నారాయణపేట ప్రతినిధి, ఆగస్టు 10 ప్రభాతవార్త:** సైబర్ నేరగాళ్ల నుండి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరగాళ్ల చూపే మోసపూరిత ఆశలకు గురికారాదని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతము అనేక రకాలుగా సైబర్ నేరగాళ్ల ప్రజలను మోసం చేయడం జరుగుతుందని అవి అధిక లాభాల కోసం ఆశపడి ఆన్లైన్లో పెట్టుబడి పెట్టకండి ఎవరో చెప్పింది విని లేదా సోషల్ మీడియాలో యాడ్స్ చూసి మోసపోకండి, మీరు పెట్టుబడి పెట్టండి మరియు మీ బంధుమిత్రులతో పెట్టుబడి పెట్టించి అదిక లాభాలు పొందండి అంటూ ఆశ చూపించే చైన్ ఇన్వెస్ట్మెంట్ మోస పూరితమైనదని గ్రహించండి. ఎవరైనా కొత్త వ్యక్తులు మీకు క్యూఆర్ కోడ్ పంపించి దాన్ని స్కాన్ చేస్తే మీకు డబ్బులు వస్తాయని చెప్తే నమ్మకండి అది సైబర్ మోసం అని గ్రహించండి. ఆన్లైన్ లోన్స్ గురించి లోన్స్ యాప్లను మీ ఫోన్ లో డౌన్లోడ్ చేసినప్పుడు మీ ఫోన్లో ఉన్న అన్ని ఫోన్ నెంబర్లు ఫోటోలు మరియు మీ వ్యక్తిగత వివరాలు యాప్ వారు మీ అనుమతి లేకుండా తీసుకుంటారు తర్వాత మీరు తీసుకున్న లోన్ తిరిగి కట్టిన ఎక్కువ డబ్బులు కట్టమని ఆ వివరాలతో వేధింపులకు గురి చేస్తారు తస్మాత్ జాగ్రత్త అని ఆన్లైన్ లోన్ ఆప్స్ ద్వారా లోన్స్ తీసుకోరాదని సూచించారు. లోన్ ఆప్స్ వేధింపులకు మీలో మీరే బాధపడవద్దు, క్షణికావేశాలకు పోవద్దు. మీ కుటుంబ సభ్యులకు, స్నేహితులకు చెప్పండి మరియు 1930కి లేదా డయల్ 100కి కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. కస్టమర్ కేర్ నెంబర్ను సంబంధిత వెబ్సైట్ నుండి మాత్రమే తీసుకోవాలి సైబర్ నేరగాళ్ల గూగుల్‌లో నకిలీ కస్టమర్ కేర్ నెంబర్ నుంచి సైబర్ మోసాలకు పాల్పడుతున్నారని తెలిపారు. పండుగలకు షాపింగ్ చేసే సమయంలో ఇచ్చే లాటరీ కూపన్లలో వ్యక్తిగత వివరాలు ఇవ్వొద్దని ఎస్పీ సూచించారు. లాటరీ కూపన్‌లో నమోదు చేసే ఫోన్ నెంబరు, మెయిల్ ఐడీ వంటి వ్యక్తిగత వివరాలు సైబర్ నేరగాళ్ల చేతికి చేరే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఎవరైనా ఈ తరహా మోసాల బారినపడితే 1930 కి ఫోన్ చేయాలని అన్నారు.తెలియని నెంబర్ నుంచి వాట్సాప్‌లో కానీ ఇన్‌స్టాగ్రామ్ లో కానీ ఫేస్బుక్లో కానీ వీడియో కాల్ చేసి ఫోటో లను న్యూడ్ ఫోటోలుగా మార్ఫింగ్ చేసి మీ బంధువులకి ఫోన్ చేస్తాము ,ఫోటోలు పంపిస్తాం,యు ట్యూబ్ లో అప్లోడ్ చేస్తాం అంటూ ఇబ్బంది పెడుతున్నారు.పార్ట్ టైం జాబ్ ఇస్తామని, లాటరీ వచ్చింది అనో, గిఫ్ట్ వచ్చిందనో, కేవైసి అప్డేట్ చేయాలని చెప్పి సైబర్ నేరగాళ్లు పర్సనల్ డీటెయిల్స్ తీసుకొని డబ్బు కాజేస్తున్నారు.ఆన్లైన్ సైబర్ నేరగాళ్ల మోసాల్లో పడకుండా అప్రమత్తంగా ఉండడం అవశ్యకం అని ఎస్పీ తెలిపారు. సైబర్ నేరాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని పోలీసులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది అని ఎస్పీ తెలిపారు.

## తెగిన కేఎల్ఐ కాల్వ.. వృథాగా పారుతున్న సాగునీరు

**వెల్దండ, ఆగస్టు 10 ప్రభాతవార్త:** మండలంలోనీ కేఎల్ఐ ఢీ-82 కాలువకు ప్రతి సంవత్సరంఎక్కడో ఒకచోట గండీ పడి వృథాగా సాగునీరు వృథాగా పారుతుంది. ఈ యేడాది కూడా మండల కేంద్ర సమీపంలో లచ్చపురం దగ్గర శనివారం రాత్రి కాలువకు గండిపడి సాగునీరు పెద్ద ఎత్తున వృథాగా పారుతుంది. వెంటనే అధికారులు తక్షణమే గండిని పూడ్చి సాగునీరు ఇవ్వాలని రైతులు కోరుతున్నారు.



## ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం



ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

**నవాబుపేట, ఆగస్టు 10 ప్రభాతవార్త:** నియోజకవర్గానికి ట్రిపుల్ ఐటి ఇంటిగ్రేటెడ్ స్కూల్ నవోదయ స్కూల్ సాధించిన సందర్భంగా జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తూ సీఎం రేవంత్ రెడ్డికి, డిప్యూటీ సీఎం,బట్టి విక్రమార్కకి జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డిల చిత్రపటాలకు నవాబ్‌పేట మండల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రామచంద్రయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ హరలింగం, మైసమ్మ చైర్మన్ జగన్ మోహన్, మాజీ జిల్లా యువజన అధ్యక్షుడు వాసు యాదవ్,మాజీ ఎంపీటీసీ నర్సింలు, మండల యువజన అధ్యక్షుడు నీలకంఠం,జహీర్ అక్తర్,నవాజ్ రెడ్డి, బంక వెంకటయ్య, కొట్టరాజేష్, ఎరుకల రాము, అజహర్, బంక అంజనేయులు, శ్రీహరి,రమేష్ గౌడ్, శ్రీను, కొల్లి నరసింహులు, చిర్ర సత్యం, ఆనంద్, కేశవులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## ప్రారంభమైన ఆరాధన ఉత్సవాలు

**నారాయణపేట టౌన్, ఆగస్టు10 ప్రభాతవార్త:** నారాయణపేట పళ్ల శ్రీ రాఘవేంద్ర స్వామి ఆలయంలో ఆదివారం 354వ ఆరాధన ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి ఈ ఉత్సవాల్లో భాగంగా స్వామివారికి సుప్రభాత నిర్మాల్య పంచామృతాభిషేకం, భజన, పల్లకి సేవ, సర్వసేవ అలంకార పంక్తి మహా నైవేద్యం తదితర ప్రత్యేక పూజలు జరిగాయి. ఉత్సవాల్లో భాగంగా జోషి రఘుప్రేమాచారి, ఆధ్యాత్మిక ప్రవచనం చేశారు. రాఘవేంద్ర స్వామిని కొలిచిన వారికి కొంగు బంగారంగా నిలుస్తున్నారన్నారు. స్వామివారి సేవలో ప్రతి ఒక్కరు ధన్యులు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు నరసింహచారి, అనిల్, దేశాయి రాఘవేంద్ర స్వామి సేవా సమితి సభ్యులు శ్రీపాద,విజి కులకర్ణి నరసింహ, శేషు, భీమ్సేనరావు, అనిరుద్ధ, ధరణిధర్, గురురాజ్ రాఘవేంద్ర, శ్రీహరి, ప్రహల్లాద, మంజునాథ్ జోషి మూర్తి, నారాయణరావు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

**ఉప్పునుంతల, ఆగస్టు 10 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉప్పునుంతల బీసీ కాలనీ (తూర్పు) గ్రామానికి చెందిన నూకం రామస్వామి అనారోగ్యంతో మృతి చెందడంతో ఆదివారం కాలనీ వాసులు మృతుని కుటుంబానికి రూ. 70 వేల ఆర్థిక సహాయం అందజేశారు. కాలనీవాసులు జమ చేసిన రూపాయలను కుటుంబ సభ్యులకు అందజేశారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**నారాయణపేట టౌన్, ఆగస్టు 10 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా కేంద్రంలో 9వవార్డులోని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాంద్వాద చిన్నయ్య ఆదివారం స్వర్గస్తులైనారు. విషయం తెలుసుకున్న మాజీ శాసన సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు యస్.రాజేందర్‌రెడ్డి వారి ఇంటికి వెళ్ళి వారి భౌతికకాయాన్ని సందర్శించి పూల మాల వేసినివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.



మృతుని కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే

## లేబర్, హెల్త్ కార్డుల పంపిణీ



లేబర్, హెల్త్ కార్డులు పంపిణీ చేస్తున్న దృశ్యం

**నారాయణపేట, ఆగస్టు 10 ప్రభాతవార్త;** జిల్లా కేంద్రంలో లైన్స్‌క్లబ్ నందు ఆదివారం రోజు విశ్వకర్మ భువనేశ్వర సంఘం ఆధ్వర్యంలో లేబర్ కార్డులు, హెల్త్ కార్డుల పంపిణీ ఘనంగా నిర్వహించారు. మహిళ సాధికారికత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ అనిత, నరసింహ, నషా ముక్త భారత్ అభియన్ కో అర్డినేటర్ లక్ష్మీకాంత్, ఆశ్రయ ఫౌండేషన్ నరేష్, సిఎస్సి హెల్త్ సెంటర్ బృందం పాల్గొని లేబర్ కార్డులు హెల్త్ కార్డులపై అవగాహన కల్పించారు. ప్రతి ఆదివారం స్పెషల్‌గా ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు విశ్వకర్మ సంఘం నాయకులు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో విశ్వకర్మ సంఘంనాయకులు వెంకటయ్యచారి, నాగేంద్రచారి, రాజన్నచారి, మోహన్‌రాజ్ శరణప్ప చారి, రాఘవేంద్రచారి జిల్లా నలుమూల నుండి వచ్చేసి విశ్వకర్మలు మహిళలు పాల్గొన్నారు.

## పెబ్బేరు మున్సిపల్ సిబ్బందికి రెయిన్ కోట్లు పంపిణీ



మున్సిపల్ కార్మికులకు రెయిన్ కోట్లు అందజేసిన ఎంఐఎం యువసేన

**పెబ్బేరు, ఆగస్టు 10 ప్రభాతవార్త :** పెబ్బేరు పట్టణ కేంద్రంలో ఎండి అఫ్రోజ్ యువసేన సభ్యుల ఆధ్వర్యంలో వర్షాకాలం సందర్భంగా కష్టపడి మున్సిపాలిటీని శుభ్రపరిచే మున్సిపాలిటీ కార్మికులకు రెయిన్ కోర్టుల పంపిణీ కార్యక్రమాన్ని అఫ్రోజ్ యువసేన సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంఐఎం మండల అధ్యక్షుడు అఫ్రోజ్ మాట్లాడుతూ మున్సిపాలిటీ కార్మికులు చేస్తున్న పనులను ప్రశంసిస్తూ వారు చేస్తున్న పని కొందరికి తక్కువగా అనిపించవచ్చు కానీ పట్టణాన్ని అద్దంలా చూసుకునే బాధ్యతను వారి విధిగా చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. చిన్న పిల్లలను శుభ్రం చేసుకోవడంలో తల్లిదండ్రులు ఏ విధంగా కృషి చేస్తారో ఈ మునిసిపాలిటీ పట్టణాన్ని కూడా శుభ్రపరచడంలో తల్లిదండ్రుల పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు వారికి రైన్ కోర్టును అందజేస్తూ వారి యోగక్షేమాల గురించి తెలుసుకోవడం జరిగింది. కార్యక్రమంలోఅవాజ్ కమిటీ రాష్ట్ర కమిటీ మెంబర్‌ఖాజా,ఎంఐఎం పార్టీ పెబ్బేరు మండల ఉప అధ్యక్షుడు జాకీర్, ఎంఐఎం పార్టీ ఎస్సి సెల్ అధ్యక్షుడు జయరాజ్, అమెర్, మస్తాన్, సలాం, అంజి, మధు, మున్సిపల్ కార్మికుల సంఘం అధ్యక్షుడుఆయుబ్,బక్కన,రాజు, ఇర్ఫాన్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు సన్మానం

**పెబ్బేరు, ఆగస్టు 10 ప్రభాతవార్త :** ఇటీవల జరిగిన ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ తెలంగాణ రాష్ట్ర బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా అవకాశం కల్పించిన సందర్భంగా గద్వాల నుండి హైదరాబాద్‌కు బయలుదేరిన సందర్భంగా పెబ్బేరు పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వి.దిలీప్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఉమ్మడి పెబ్బేరు మండల బీఆర్ఎస్ పార్టీ నేతలు పెబ్బేరు బైపాస్ రోడ్డు పక్కన ఉన్న ఆనంద్ భవన్ హోటల్‌కి విచ్చేసిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ పెబ్బేరు మున్సిపల్ వైస్ చైర్మన్ కర్రెస్వామి, పెబ్బేరు మండల బీఆర్ఎస్ పార్టీ నేతలు పెద్దింటి వెంకటేష్ ఎద్దుల సాయినాథ్, అఖిల్ చారీ, మేకల ఎల్లయ్య, చిన్నఎల్లారెడ్డి, బీటీ శివ, శంకర్‌గౌడ్, బీసుపల్లి ముదిరాజ్, గోనెల సహదేవు, గొడుగు శాంతన్న, ఎద్దుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



ప్రవీణ్ కుమార్‌ను సన్మానించిన పెబ్బేర్ బిఆర్ఎస్ నాయకులు

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి

◆ సిపిఎం నాయకులు ◆ అంబేద్కర్ విగ్రహం ఎదుట సిపిఎం నిరసన


**అమరచింత ఆగస్టు10, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని సిపిఎం, జిల్లా నాయకులు, బి. వెంకటేష్, ఆర్ ఎన్. రమేష్, సిపిఎం మండల కార్యదర్శి, జిఎస్ గోపి, ఎస్ అజయ్, టి. రాఘవేంద్ర కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆదివారం అమరచింత మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42శాతం రిజర్వేషన్ అమలు చేయాలని అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపిన పార్లమెంటులో బిజెపి ముస్లింలకు రిజర్వేషన్లు పొందుతారని సాకుతో బీసీల రిజర్వేషన్లను అమలు చేయడం లేదని వారు అన్నారు. అలాగే బిజెపి పాలిత రాష్ట్రాల్లో గుజరాత్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలలో మైనార్టీలకు బీసీ రిజర్వేషన్లు అమలు చేస్తూ తెలంగాణలో మాత్రం ముస్లింలకు వ్యతిరేకంగా బిజెపి వ్యవహరిస్తుందని వారు అన్నారు.ముస్లింలలో ఆర్థికంగా,రాజకీయంగా వెనుకబాటుకు గురవుతున్నారని వారు అన్నారు. బీసీరిజర్వేషన్లు అమలు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వ తీర్పు వ్యతిరేకంగా అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలని వారు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి బీసీల 42 శాతం రిజర్వేషన్లు అమలు కోసం ఐక్యంగా ఉద్యమించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో శ్యాంసుందర్, వంటి, అంజి, తిరుమల శ్రీను,శివ,జహంగీర్, ఫారుక్, డిసిరాజేందర్, తదితరులు పాల్గొన్నారు.




సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన తెలుపుతున్న దృశ్యం

# నులిపురుగుల నివారణ - ఆరోగ్యానికి రక్షణ

● నేడు జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం ● మాత్రల పంపిణీకి ఏర్పాట్లు పూర్తి



**ఉప్పునుంతల, ఆగస్టు 10 ప్రభాతవార్త :** సమాజంలో తరచుగా తక్కువ ప్రాధాన్యత ఇచ్చే ఒక సమస్య, కానీ దీని ప్రభావం తీవ్రమైనదిగా మారుతున్నది. అదే నులి పురుగుల సంబంధించిన వ్యాధులు. గ్రామీణ ప్రాంతాల్లో ముఖ్యంగా చిన్న పిల్లల్లో ఎక్కువగా కనిపించే ఈ సమస్య ప్రస్తుతం పట్టణాల్లో విస్తరిస్తోంది. శరీరంలో నివసించే ఈ సూక్ష్మ జీవులు అనేక రకాల ఆరోగ్య సమస్యలకు కారణమవుతున్నాయి. నులిపురుగులు మన శరీరంలోకి ప్రవేశించినప్పుడు ఆహారం ద్వారా పోషకాల్ని చురుకుగా గ్రహించేస్తాయి. ఇవి ముఖ్యంగా చిన్నపిల్లలలో ఆకలి తగ్గుదల,వాంతులు, కడుపునొప్పి,వికారం,రక్తహీనత,ఎదుగుదల లోపం వంటి సమస్యలకు దారి తీయగలవు. కొన్నిసార్లు దీర్ఘకాలంలో జీవించగలగే ఈ నులి పురుగులు గర్భిణీల ఆరోగ్యానికి భిన్నంగా ప్రభావితం చేస్తాయి. భారత ప్రభుత్వం ఆరోగ్య మిషన్ ద్వారా డివార్మింగ్ డే (నులిపురుగు నివారణ దినోత్సవం) నిర్వహిస్తోంది. ఈ సందర్భంలో విద్యాలయాల్లో, ఆశావర్కర్లు గ్రామాల్లో పిల్లలకు అల్బెండా జోల్ గోళీలు ఇవ్వడం జరుగుతుంది. ఇది గర్భాశయంలో ఉండే నులిపురుగులను నాశనం చేస్తుంది. ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఈ మాత్రలు వాడటం వల్ల నులిపురుగుల ప్రభావాన్ని నియంత్రించవచ్చు. కానీ ప్రజల భాగస్వామ్యం లేకుండా ఈ కార్యక్రమాలు విజయవంతంకావు. జాగ్రత్తలు నివారణా చర్యలు నులి పురుగులను నివారించాలంటే కేవలం మాత్రలు తీసుకోవడం సరిపోదు. మన జీవనశైలిలో మార్పులు అవసరం భోజనానికి ముందు, తర్వాత చేతులు సబ్బుతో కడుక్కోవాలి ఎల్లప్పుడూ మరుగుదొడ్లు ఉపయోగించాలి తరిగిన గోళ్లు ఎల్లప్పుడూ కత్తిరించి ఉంచుకోవాలని మట్టి తోలిన పండ్లు, కూరగాయలు శుభ్రంగా కడిగి తినాలని సూచించారు. రహదారి మీద ఉండే అపరిశుభ్ర ఆహార పదార్థాలను భుజించక పోవడం మంచిగానే వైద్యులు సూచిస్తున్నారు. ఈ చర్యలు సాధారణ మైనవే అయినప్పటికీ, ఇవి అనుసరించినప్పుడే ఆరోగ్య రక్షణ సాధ్యమవుతుంది. నులిపురుగుల నివారణ అనేది వ్యక్తిగత ఆరోగ్యానికి మాత్రమే కాదు, సమాజ ఆరోగ్యానికి కీలకం. ఒకరి అజాగ్రత్త వల్ల మరొకరికి వ్యాధులు వ్యాపించవచ్చు. అందువల్ల ప్రతి కుటుంబం ప్రతి వ్యక్తి స్వచ్ఛతపై దృష్టి పెట్టాలి. ముఖ్యంగా స్కూళ్ల లో విద్యార్థులకు పరిశుభ్రతపై పాఠాలు,అనుభవాత్మక కార్యక్రమాలు నిర్వహించాలని, చిన్న సమస్యల కనిపించే నులి పురుగుల బారిన పడితే పెద్ద ఆరోగ్య నష్టం కలుగుతుంది. ఇది మానవ శరీరం లో నిశ్శబ్దంగా వ్యాధులను పెంచుతుంది. వాటిని దూరం చేసేందుకు అవగాహన,పరిపూర్ణ నడవడి,వ్యవస్థిత జీవనశైలి అవసరం. ప్రతి ఒక్కరూ స్పందిస్తేనే "నులిపురుగుల నివారణ" అనే పదం ఒక కార్యాచరణగా మారుతుంది. ఆరోగ్యంగా జీవించాలంటే నులిపురుగుల నివారణ లక్ష్యంగా ఐక్యతచాట్‌కి వచ్చిన అవసరం ఎంతైనా ఉంది.



# స్థానిక సంస్థల ఎన్నికలో బీఎస్పీ గెలుపే లక్ష్యంగా పని చేయాలి

**బీఎస్పీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జుట్ల నరేందర్**



మాట్లాడుతున్న బీఎస్పీ నాయకులు

**మక్తల్ టౌన్, ఆగస్టు10 ప్రభాతవార్త:** జిల్లా కమిటీ సమీక్ష సమావేశం మక్తల్‌లోని పార్టీ కార్యాలయంలో బీఎస్పీ జిల్లా ఇంచార్జి గువ్వల తిరుపతి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీఎస్పీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జుట్ల నరేందర్ పాల్గొని మక్తల్, నారాయణపేట నియోజకవర్గ కమిటీల ను పునసమీక్షించారు. సమావేశ అనంతరం పాత్రికేయుల సమావేశం ద్వారా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలో బీఎస్పీ గెలుపే లక్ష్యంగా పని చేయాలని నాయకులకు,కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు. కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42 రిజర్వేషన్లు కల్పిస్తామని బీసీలను ఎన్నికల ఓటు బ్యాంకు కోసం ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ఓటమి భయంతో కాంగ్రెస్ బిజెపి పార్టీలు బీసీ సమాజాన్ని మభ్య పెడుతూ కాలయాపన చేస్తున్నాయని తెలియజేశారు. 55 సంవత్సరాలు పాలించిన కాంగ్రెస్ పార్టీకి బీసీల రిజర్వేషన్లు గురించి ఆలోచన ఎందుకు రాలేదని మరి బిజెపి ఎందుకు అడ్డు పడుతోందని ఇక మీ కుట్రలను ప్రజలు గమనిస్తున్నారని తెలియజేశారు. రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికలో ఎన్నికల్లో బీఎస్పీ పార్టీనీ ఆదరించి గెలిపించాలనీతెలియజేశారు. ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ నారాయణపేట జిల్లా కార్యదర్శి బండారి చంద్రశేఖర్ మక్తల్ నియోజకవర్గ ఇన్చార్జి పాలెం వెంకటయ్య మక్తల్ నియోజకవర్గ అధ్యక్షులు కేవీ నరసింహ ఉపాధ్యక్షులు పరుశురాం ప్రధాన కార్యదర్శి మల్ రెడ్డి కోశాధికారి మల్లికార్జున్ మక్తల్ పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్ , చంద్రప్ప,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న ఇసుక రవాణాను నిలిపివేయాలి

**సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గం పర్వతాలు**



**వంగూరు, ఆగస్టు10 ప్రభాతవార్త:** వంగూరు మండలంలోని డిండిచింతపల్లి , ఉల్పర, పోతారెడ్డిపల్లి, జాజాల పరిసర ప్రాంతాలైన దుందుభి నది నుండి అక్రమంగా ఇసుకను తప్పుడు బిల్లులు సృష్టించి చేరవేస్తున్న ఇసుక రవాణాను వెంటనే నిలిపివేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వంగూరు మండల కేంద్రంలో సిపిఎం పార్టీ మండల విస్తృతస్థాయి సమావేశం సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ముఖ్యంగా వంగూరు మండలం దుందుభి నది నుండి ఇసుక మాఫియాలు అధికార పార్టీ అండదండలతో చలామణి అవుతూ ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న సంబంధిత జిల్లా అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదని మొదటగా వచ్చిన టిప్పర్‌కు మాత్రమే పర్మిషన్ కాగితాలుచూపిస్తూ వెనుక నుండివచ్చే టిప్పర్లకు ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను సుదూర ప్రాంతాలకు తరలిస్తున్నారని అన్నారు. జాజాల పోతారెడ్డిపల్లి, రంగాపూర్, గ్రామాల నుండి రాత్రి పగలు అనే తేడా లేకుండా శబ్దానికి ఇంట్లో ఉన్న సామాన్లు పడిపోయి నిద్రకు ఆటంకం కలిగిస్తున్నాయని ఆయా గ్రామాల ప్రజలు మొరపెట్టుకున్న పట్టించుకోవడం లేదు అంతేకాకుండా రోడ్ల అన్ని టిప్పర్‌లో ఉన్న అధికలోడుకు రోడ్లు బద్దలై ద్విచక్ర వాహనాలు కూడా నడవటానికి వీలు లేకుండా రోడ్లు మొత్తంపాడయ్యాయని ఇలాంటి టిప్పర్లను అడ్డుకుంటే జాజాల ఇసుక కాంట్రాక్టర్లకు అండదండలుగా ఉంటున్న పోలీసు అధికారులు నలుగురుపై బైండోవర్ కేసులు ఐదు మందిపై ఎఫ్ఐఆర్ బుక్ చేసి గ్రామ ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి ఇసుక డప్పుల దగ్గరకు వెళ్లకుండా అడ్డుకోవడం జరుగుతుందని అన్నారు.అక్రమ ఇసుకనునిలిపివేయకుంటే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింత ఆంజనేయులు మండల కార్యదర్శి బి బాలస్వామి మండల కమిటీ సభ్యులు బి శివరాములు చింత భీమరాజు శాఖ కార్యదర్శి బాల్ లింగం రైతు సంఘం నాయకులు లక్ష్మయ్య వ్యవసాయ కార్మికసంఘం నాయకులు పి శ్రీను, సిఐటియు నాయకులు, పరశురాములుకేశవులు మైనార్టీ నాయకులు సుల్తాన్ పాల్గొన్నారు.

## కాషాయ తీర్థం పుచ్చుకున్న మాజీ ఎమ్మెల్యే గువ్వల

**గువ్వలను కలిసిన లింగాల బిజెపి శ్రేణులు**



గువ్వల బాలరాజును కలిసిన లింగాల బిజెపి నాయకులు

**లింగాల ఆగస్టు 10 ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు,ఓబిసి మోర్చా జాతీయ అధ్యక్షులు డా.కె.లక్ష్మణ్ సమక్షంలో ఆదివారం అచ్చంపేట బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు భారతీయ జనతాపార్టీ చేరారు. వారికి కాషాయం కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా లింగాల భారతీయ జనతా పార్టీ శ్రేణులు గువ్వల బాలరాజు పార్టీలో చేరిన సందర్భంగా వారిని లింగాల మండలంలోని బిజెపి సీనియర్ నాయకులు నాయకప్పు మహేశ్వరం,మండల అధ్యక్షులునవీన్,మాజీ మండల ధ్యక్షులు యాదగిరి సలేశ్వరం, బళ్లారి నాగేష్,మాకం సుధాకర్,విష్ణుచారి గువ్వల బాలరాజును కలిశారు. అచ్చంపేట నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని,పార్టీ కార్యకర్తలు అండగా నిలబడాలని కోరారు.

## బైక్ ర్యాలీని విజయవంతం చేయండి

**పివైఎల్ జిల్లా అధ్యక్షులు ప్రతాప్, కార్యదర్శి సిద్దు**

**నారాయణ పేట, ఆగస్టు 10 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా కేంద్రంలో సోమవారం రోజు ప్రగతిశీల యువజన సంఘం ఆధ్వర్యంలో గంజాయి మత్తు డ్రగ్స్ మద్యానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ ఉంటుందని ఈ ర్యాలీని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ప్రతాప్ సిద్దు మాట్లాడుతూ రాష్ట్రంలో గంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాలు హైదరాబాద్ వరకే ఉండే ఒకప్పుడు పరిస్థితి కానీ నేడు గ్రామాల్లోకి స్కూల్లో కాలేజీలోకి వచ్చిన పరిస్థితి ఉందని దీనికి వ్యతిరేకంగా యువత పోరాడాలని దీన్ని సమూలంగా నాశనం చేయాలని దీనికి వ్యతిరేకంగా ప్రగతిశీలయువజన సంఘం రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపడుతుందని వారు అన్నారు జిల్లా కేంద్రంలో జరగబోయే బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అలాగే యువత కూడా గంజాయి మత్తు డ్రగ్స్ మద్యం లాంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని లేకపోతే జీవితాలేకాదు కుటుంబాలు నాశనం అవుతున్నాయని అన్నారు.



అఖండ జ్యోతుల ఊరేగింపు నిర్వహిస్తున్న దృశ్యం

## నేత్ర పర్వంగా చౌడేశ్వరి మాత అఖండ జ్యోతుల ఊరేగింపు

**నారాయణపేట టౌన్, ఆగస్టు10 ప్రభాతవార్త:** నారాయణపేట పట్టణంలోని బ్రాహ్మణ్ వాడి తొగట వీరక్షత్రియ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం చౌడేశ్వరి మాతకు అఖండ జ్యోతుల ఊరేగింపును పట్టణ పురవీధుల మీదుగా భజన సంకీర్తనలతో ఖడ్గ విన్యాసాలతో నందికోలు ఆటలతో కన్నుల పండువగా నిర్వహించారు. అంతకు ముందు అమ్మవారి మూల విరాట్ విగ్రహానికి మహా అభిషేకం, కుంకుమార్చన, పుష్పాలంకరణ, ప్రత్యేక పూజలతోపాటు మహా మంగళహారతి సర్వదర్శనం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు మహిళలు దేవాలయ కమిటీసభ్యులు తొగట వీర క్షత్రియ కులబాంధవులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న రిలే నిరాహార దీక్ష



నాలుగో రోజు కొనసాగుతున్న కానుకుర్తి రైతుల నిరాహార దీక్షలు

**దామరగిద్ద, ఆగస్టు 10 ప్రభాతవార్త:** నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతలలో భూములు కోల్పోతున్న కానుకుర్తి రైతులు నాల్గవ రోజు దీక్ష కొనసాగుతుంది. ఈ సందర్భంగా రైతులు ప్రభుత్వం తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు గడ్డమీది శ్రీనివాస్, కార్యదర్శి మొగులప్ప, మాజీ ఉప సర్పంచ్ హనుమయ్యగౌడ్,సాబప్ప,శీలంనర్సిరెడ్డి, సురేష్, గడ్డ మీది మాహిపాల్, నాగారాజ్ ఉన్నారు.

## ఘనంగా చౌడేశ్వరి దేవి జ్యోతి ఉత్సవాలు

**మద్దూర్, ఆగస్టు 10 ప్రభాతవార్త:** మద్దూరు మున్సిపాలిటీ కేంద్రంలో ఆదివారం శ్రీ చౌడేశ్వరి దేవి జ్యోతి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలను రాఖీ పౌర్ణమి రోజు జల్దీ కార్యక్రమం మరుసటి రోజు జ్యోతి ఉత్సవాలను పుర వీధుల గుండా ఆటో పాటలతో సందడి చేస్తూ నిర్వహిస్తారు. ఉత్సవాలలో భాగంగా భక్తులు చువ్వలతో గుచ్చుకోవడం, కట్టర్ షావా వంటి ఆచారాలను పాటిస్తూ ఊరేగింపుగా జ్యోతులు ఊరేగింపుగా ఆలయానికి తీసుకెళ్తారూ. ఈ ఉత్సవాలలో చౌడేశ్వరి ఆలయ కమిటీ అధ్యక్షులు కొంతం విటల్, పెద్దకోట్ల రతీష్, పెద్దకోట్ల కరెంటు బాలరాజు,పెద్దకోట్ల బిచ్చన్న,పెద్దకోట్ల నరసింహులు, రుమాండ్ల మహాదేవ్, రుమాండ్ల నర్సింలు టైలర్, తొగుటవీర యువసేన శేఖర్, రమేష్, కృష్ణ, విజయ్ కుమార్, భరత్, సతీష్, ప్రవీణ్,మహిపాల్, నవీన్ కుమార్, బాలరాజ్, నరసింహులు, తదితర సభ్యులుఉమ్మడి జిల్లా తోట వీర క్షత్రియులు పాల్గొన్నారు.

## రైతు బీమాకు దరఖాస్తు చేసుకోండి

**చిన్న చింతకుంట, ఆగస్టు10 ప్రభాతవార్త:** జూన్ 5 వరకు కొత్త పట్టా పాస్ పుస్తకం వచ్చిన రైతులు రైతు భీమాకు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి రాజేష్ కన్నా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కొత్తగా పట్టాదారు పాసుపుస్తకం వచ్చి ఇంతవరకు రైతు బీమా చేసుకొని రైతులు మాత్రమే రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. 14 ఆగస్టు 1966 నుండి 14 ఆగస్టు 2007మధ్యలో పుట్టిన రైతులు మాత్రమే రైతు బీమాకు అర్హులని ఆయన తెలిపారు. ఆధార్ కార్డులో 18 నుంచి 59 వయస్సు ఉన్న రైతులు రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. రైతు భీమాకు కావలసిన పత్రాలు రైతు పట్టా పాస్ పుస్తకం లేదా తహసిల్దార్‌తో డిజిటల్ సంతకమైన డిఎస్ పేపర్ జిరాక్స్,రైతుఆధార్ కార్డు,నామిని ఆధార్ కార్డుల జిరాక్స్‌లతోపాటు దరఖాస్తు ఫారం పూర్తి చేసి అందుబాటులో ఉన్న రైతు వేదికలోని ఏఈఓకు అందజేయాలని ఆయన తెలిపారు. రైతు బీమాకు చివరి తేదీఆగస్టు 13 తేదీలోపు దరఖాస్తులుచేసుకోవాలన్నారు.ఏవైనా సందేహాలు ఉంటే మండల కేంద్రంలోని సంబంధిత వ్యవసాయ శాఖకార్యాలయంలో అధికారులను సంప్రదించాలని తెలిపారు.

**ఇటిక్యాల, ఆగస్టు 10 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఆయా గ్రామాలలో 2025 జూన్ 5వ తేదీలోగా కొత్తగా రైతులు పట్టాదారు పాసుపుస్తకాలు కలిగిన వారు ఈనెల 13వ తేదీలోగా రైతు బీమా పథకానికి దరఖాస్తులు చేసుకోవాలని ఆ రైతులు 18నుండి 59 సంవత్సరాల లోపు వయసు కలిగి ఉండాలని మండల వ్యవసాయ అధికారి రవికుమార్ రైతులకు సూచించారు. కొత్తగా భూ భారతి లో డిజిటల్ సంతకం కలిగి పట్టాదార్ పాస్ పుస్తకం 2025 వ సంవత్సరం జూన్ 5వ తేదీ లోగా పట్టాదారు పాసు పుస్తకం పొందిన వారు రైతు బీమా పథకానికి 18 నుండి 59 ఏళ్ల వయస్సు కలిగిన రైతులు,ఈ నెల 13 వ తేదీ వరకు ఆయా గ్రామాల క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని, అంతేకాక రైతు బీమా పథకం చేసుకోవడానికి 1966 ఆగస్టు 14 నుంచి 2007 ఆగస్టు 14 మధ్య జన్మించిన వారు అర్హులని దరఖాస్తు చేసుకొనే రైతులు తమ దరఖాస్తు ఫారం, ఆధార్ కార్డు, నామినీ ఆధార్ కార్డు,పట్టాదారు పాస్ బుక్,లేదా డిజిటల్ సంతకం చేసిన భూభారతి పత్రాలు స్వయంగా ఇవ్వాలని రైతులను కోరారు. అదేవిధంగా ఇప్పటికే బీమా పథకం చేసుకున్న రైతులు నామినీ ని మార్చుకోవాలన్న మరియు ఏమైనా వివరాలు సరి చేయాలనుకున్న రైతులు క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని మండల వ్యవసాయ అధికారి రవికుమార్ రైతులకు సూచించారు.

**దేవరకద్ర, ఆగస్టు 10 ప్రభాతవార్త:** కౌకుంట్ల మండల కేంద్రంలోని రైతులు రైతు బీమా పథకానికి అప్లై చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి శివకుమార్ వార్త ప్రకటనలో తెలిపారు. 2025 నుంచి 26 సంవత్సరానికి సంబంధించి రైతు బీమా ఆగస్టు 14వ తారీకు నుంచి మొదలవుతుంది అన్నారు.కొత్త పట్టాదారు పాస్ పుస్తకం వచ్చినవాళ్ల ఇంతకుముందు రైతు బీమా పథకముకు దరఖాస్తు చేయని వాళ్ళు ఆగస్టు 11 తారీఖు నుంచి 13వ తారీకు వరకు వారి గ్రామ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారి రైతు వేదికలో మీ దరఖాస్తును సమర్పించాలని అన్నారు. ఒకసారి దరఖాస్తు చేసిన వాళ్ళు మళ్లీ దరఖాస్తు చేయవలసిన అవసరం లేదన్నారు. ఇంతకుముందు ఇచ్చిన వివరాలలో ఏమైనా తప్పు ఉన్నట్లయితే వారు మాత్రం దరఖాస్తు చేసుకోవచ్చు. రైతు బీమా దరఖాస్తు కేవలం మూడు రోజులు మాత్రమే. ఈ దరఖాస్తులు ఆగస్టు 11 నుంచి 13 వ తారీకు వరకు మాత్రమే దరఖాస్తులు స్వీకరించబడును. రైతు భీమా పథకం కు దరఖాస్తు చేసుకోవడానికి కావలసిన డాక్యుమెంట్లు 1. రైతు పట్టాదారు పాస్ పుస్తకం 2. రైతు ఆధార్ కార్డ్ 3. నామిని ఆధార్ కార్డ్ 4 దరఖాస్తు ఫారం నింపి సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారికి ఇవ్వవలెను అని వ్యవసాయ అధికారి శివకుమార్ అన్నారు.

# నన్ను క్షమించండి.. అవకాశవాదిని కాదు



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

(మొదటి పేజీ తరువాయి)

తీసుకొని కేసీఆర్‌ను ముఖ్యమంత్రి చేద్దామని నిర్ణయం తీసుకున్నామని, ముఖ్యమంత్రికి ఎమ్మెల్యే పదవి కానీ ప్రజలు కానీ నిబద్ధత కలిగినటువంటి నాయకులం కాబట్టి ముఖ్య మంత్రిగా కేసీఆర్‌ను నియమించుకున్నాం. మొన్న అచ్చ పేటలో ఓ నాయకుడు మాట్లాడుతూ కష్టకాలంలో కేసీఆర్‌ను కాపడుకోవాలని అన్నారు, కానీ నేను కాపాడ దలుచుకున్నది నేను త్యాగం చేయదల చుకున్నది నాపేద వర్గాల కోసం నా పేద వర్గాలను ఎవరైతే కాపాడుతారో నా జీవితకాలం పనిచేయాలని నిర్ధారించుకొని, వచ్చిన ఒక ఆశామాసి నిర్ణయం కాదని, బిజెపిలోకి రావడానికి ప్రజల ఆలోచనలు చాలా దృఢంగా ఉన్నాయని, ప్రజలం దరూ కూడా మోడీ నాయకత్వాన్ని విశ్వసిస్తున్నారని గువ్వల పేర్కొన్నారు.మోడీ యుద్ధం చేసి, యుద్ధం ఎందుకు ఇట్లా ముగించారో తెలియకుండా యుద్ధాన్ని మధ్యలోనే వదిలేసింది అంటున్నారు, దేశ రక్షణ విష యంలో బాధ్యత కలిగిన ప్రభుత్వంప రకంగా వ్యవహరిం చాలో తెలియదా ఆపరేషన్ ఎట్లా ముగించాలని ముగించారో తెలియదా ఎంత గొప్ప హెచ్చరిక ప్రపంచానికి మోడీ చేశారో తెలియదు కానీ ఆపరేషన్ సిందూర్ విఫల మైందని విఫల ప్రయత్నాలు చేస్తే ఓట్లు వేస్తారని పద్ధతిలోను డైరెక్ట్‌గా మోడీ ఎక్కుపెట్టి మాట్లాడుతున్నారు. మాజీ మంత్రి కేటీఆర్ నన్ను బచ్చాగాడు అంటున్నారు, నాకంటే పెద్ద వారు ఎం కాదు, కేటీఆర్ మొదటిసారి గెలుపొందింది మీ మొత్తం శక్తిని ఖర్చుపెట్టి. గెలిస్తే 300 ఓట్లతో శాసనసభ్యులు అయ్యారని, నేను ఎమ్మెల్యేగా నిలబడితే ఒక్కరు కూడా పనిచేయకుండా ప్రజల గుండెల్లో ఉన్నటువంటి తెలంగాణ వాదం ప్రజల గుండె ల్లో ఉన్నటువంటి పేదవాడి పైన ప్రేమ కులం చూడలేదు మతం చూడలేదు వారి గురించి ప్రశ్నించలేదు కానీ నేను నా నిర్ణయం మేరకు నేను బిజెపి పార్టీలో చేరుతా అంటే నన్ను రకరకాల ఇబ్బందులు పెడుతూ మీరు సోషల్ మీడియాలో వాళ్ళ గ్రూపులలో వాళ్లు పెంచి పోషిస్తున్నటువంటి యూట్యూబ్ ఛానల్‌లలో మాట్లాడిస్తున్నారు. నేను ఈప్రయత్నం చేస్తే నా ప్రయత్నంలో విజయం సాధించాలని, మా తల్లిదండ్రుల ఆశీర్వదించి పంపిస్తే నా సతీమణి తోడుగా వస్తుంది కానీ ఆమె పైన నోటికొ చ్చినటువంటి పదజాలం వాడుతూ ఇష్టారితిలో మమ్మల్ని కుంగిపోయే విధంగా మీరు ఏదైతే సందేశాలు, పోస్టులు పెడుతున్నారో దయచేసి ఆపండి.. ఆపకపోతే చట్టపరంగా చట్టం తనపని తాను చేసుకుంటూ వెళ్లే విధంగా మేము న్యాయస్థానాన్ని సంప్రదిస్తాం. రకరకాల వేధికలను సంప్రదిస్తాం. వినకపోతే ఇక్కడున్నటువంటి దమ్మున్నటు వంటి కార్యకర్తలు నాయకులు ఏ రకంగా బుద్ధి చెప్పాలో చెబుతామని ఈ సందర్భంగా తెలియజేస్తూన్నన్నామ న్నారు. నా చేరిక విషయాన్నీ నా పార్టీ విషయం కానీ దయచేసి పెద్దగా మాట్లాడాల్సిన అవసరం మీకులేదు. ఎందుకంటే మీకు కావాల్సింది అధికారం కేసీఆర్ చెప్పిన మాట విఫలమంటే సంవత్సరాలు సేవలందించి నటువంటి పార్టీగా మీపై వచ్చినటువంటి విమర్శలను ఎదుర్కొంటున్న, మీ దగ్గర ఏదో ఆశించి పని చేస్తున్నటు వంటి నాయకులను మీ పైన వస్తున్నటువంటి విమర్శల ను ఖండించే దానికి వాడుకోకండి, మీకు మీ వెంబడి ఎవరైతే నడుస్తున్నారో వాళ్లను ఈ మీడియాను అన్నింటి`ని కూడా ఉపయోగించి చివరి పౌరుడి వరకు ప్రభుత్వ ఫలాలు అందాలన్నా ఏ రకమైన ప్రాణాలిక పెట్టుకుంటే బాగుంటదో చూడండి. గాని అనవసరంగా పోటీలు బడి ప్రజా ఎజెండాను పక్కనపెట్టి స్వాంత ఎజెండా కోసం దేశాన్ని రాష్ట్రాన్ని ప్రజలను తప్పు పట్టించవద్దని కోరుకుంటూ నన్ను ఇంత గొప్పగా, గొప్ప మనసుతో నన్ను పార్టీలోకి ఆహ్వానించినటువంటి పెద్దలు, రాష్ట్ర అధ్యక్షులు అన్న రామచంద్ర రావుతో పాటుగా ఇక్కడన్నటువంటి ప్రతి ఒక్కరకి నేను రెండు చేతులు జోడించి కృతజ్ఞతలు తెలుపుతున్న అన్నారు. ఈరోజు బిజెపి రాష్ట్ర కార్యాలయంలో వందలాది కార్యకర్తలతో కలిసి బిజెపిలో చేరిన మాజీ శాసన సభ్యులు గువ్వల బాలరాజు, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రాంచందర్ రావు, బిజెపి ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు డా.లక్ష్మణ్, ఎమ్మెల్సీ సి.అంజిరెడ్డి,సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి, హరీష్‌బాబు, తదితర సీనియర్ బిజెపి నాయకుల సమక్షంలో గువ్వల బాలరాజు బిజెపి కండువా కప్పుకొని, బిజెపి సభ్యత్వం తీసుకొని కమలదళంలో చేరారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర, స్థాయి మరియు జిల్లా స్థాయి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్‌రావుకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

# రుద్ర సముద్రంలో అంబేద్కర్ విగ్రహం ఎదుట ధర్నా

(మొదటి పేజీ తరువాయి)

కాదని వెంటనే ప్రభుత్వం స్పందించి నూతన విగ్రహాన్ని ప్రభుత్వ ఖర్చులతోనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. రాజ్యాంగ నిర్మాతకే రక్షణ లేకపోతే ప్రజలకు ఎట్లా రక్షణ కల్పిస్తారని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఈ అరాచక శక్తులను అరెస్టు చేయకపోతే ప్రజా సంఘాల ఐక్య సంఘటనగా ఏర్పడి పెద్ద ఎత్తున ఉద్యమాన్ని నిర్మిస్తామని హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మక్తల్ అధ్యక్షులు పృథ్వీరాజ్,ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులునాగేష్, మానవ హక్కుల కార్యకర్త మద్దిలేటి, అంబేద్కర్ యువజన సంఘం మక్తల్ సలహాదారులు పోలప్ప, రుద్ర సముద్రం మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, అంబేద్కర్ యువజన సంఘం మక్తల్ ప్రధాన కార్యదర్శి బండారి కృష్ణ, సహకార్యదర్శి రవికుమార్, కార్యవర్గ సభ్యులు అంజయ్య, శ్రీహరి,రామచంద్ర, రుద్రసముద్రం అంబేద్కర్ యువజన సంఘం రుద్ర సముద్రం ప్రధాన కార్యదర్శి జనార్ధన్ నాయకులు దుబాయ్ ఆంజనేయులు,కే రామలింగప్ప, మహమ్మద్ పాషా,ఉప్పరి శేఖర్, శాంతప్ప,చంద్రాములు, నర్సిములు, నీలప్ప, లింగప్ప, రోహిత్, శివ, హరీష్, అశోక్, బాలప్ప, ఎద్దుల చిన్నన్న,మోనోజీ,కృష్ణయ్య, లింగప్ప, శ్రీను, వెంకటేష్, నర్సప్ప, అంజప్ప ,సుదాకులు నర్సిములు,వెంకటయ్య,రాజు పాల్గొన్నారు.

# ఎస్సీ హాస్టల్లో నులి పురుగుల నిర్మూలన దినోత్సవం



**చిన్నంబావి, ఆగస్టు 10 ప్రభాతవార్త :** మండల పరిధిలోని కొప్పునూర్ ఎస్సీ బాలుర హాస్టల్లో ఆదివారం ఉదయం "జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం" జరిగింది. ఈ సందర్భంగా హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు, పిల్లల శరీరంలో నులిపురుగులు ఏర్పడటానికి ప్రధాన కారణం మట్టిలో ఆడటం,శరీర శుభ్రత పాటించకపోవడం వలన నులి పురుగులు శరీరంలో ఏర్పడితే, ఆకలి తగ్గడం, రక్తహీనత, కడుపులో నొప్పి, పోషకాహార లోపం, ఎదుగుదల తగ్గడం వంటి సమస్యలు ఏర్పడతాయని అన్నారు.ఈ విషయంలో విద్యార్థులతో పాటు వాళ్ళ పేరెంట్స్ కూడాఅవగాహన కలిగి ఉండటం అవసరం అన్నారు. ప్రభుత్వం ఫిబ్రవరి 10,ఆగస్టు 10న ప్రతి సంవత్సరంలో రెండు సార్లు నులి పురుగుల నివారణ దినోత్సవం నిర్వహిస్తుంది. అందుకే ఆయా సందర్భాలలో ఆరోగ్య సిబ్బంది కేవలం ఊళ్ళలోని పిల్లలకే కాకుండా ప్రతి స్కూల్‌కి, హాస్టల్‌లకు వచ్చి, వీటికి సంబందించిన మందులు ఉచితంగా పంపిణీ చేస్తారన్నారు. ఆ విధంగా ఇచ్చే మందులను తప్పక ప్రతి విద్యార్థి క్రమం తప్పకుండ వాడాలనీ అందుకే విద్యార్థులందరు మట్టిలో ఆడకుండా, చక్కటి ఆరోగ్యకర అలవాట్లు,శరీర శుభ్రత పాటిస్తూ నులి పురుగుల బారి నుంచి మిమ్మల్ని మీరు రక్షించుకోవాలని పిలుపునిచ్చారు. నేటి బాలలే రేపటి పౌరులు అన్న నినాదం ఎప్పటికి మరువకుండాతగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డితో పాటు హాస్టల్ విద్యార్థులు, హాస్టల్ వర్కర్స్ నరేష్, గోవిందు పాల్గొన్నారు.

# నిశ్చితార్థ వేడుకలో బీజేపీ నాయకులు

**భూత్పూర్.ఆగస్టు 10,ప్రభాతవార్త :** భూత్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఏడోవార్డు అమిస్తాపూర్‌కు చెందిన బీజేపీ నాయకుడు శ్రీశైలం కూతురి వివాహ నిశ్చితార్థ వేడుకలు ఆదివారం జరిగాయి .ఈ వేడుకలకు బీజేపీ జిల్లా మైనార్టీ మోర్చా అధ్యక్షుడు ఎండి ఫారూక్‌తో పాటు దేవరకద్ర నియోజకవర్గ నాయకుడు కెంద్యాల శ్రీనివాస్(ఐదిండ్ల శ్రీను),కెఎంఆర్ ఫంక్షన్ హాల్ నిర్వహకులు ఎండి జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

# శతాబ్ది ఉత్సవాలు రండి..

**- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండారి శాంతికుమార్‌కు ఆహ్వానం పలికిన కమిటీ సభ్యులు**



ఆహ్వానం అందజేస్తున్న కమిటీ సభ్యులు

**జడ్చర్ల, ఆగస్టు10,ప్రభాతవార్త:** బాదేపల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల శతాబ్ది ఉత్సవాలకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని బిజెపిరాష్ట్ర కోశాధికారి శాంతకుమార్ స్పష్టం చేశారు. ఆదివారం మహబూబ్ నగర్ లోనీ ఆయన నివాసంలో శతాబ్ది ఉత్సవ కమిటి కార్యవర్గం కలుసుకుని ఉత్సవాలకు సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా ఉత్సవాలను విజయవంతం చేసుకుందామని. పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాల 100ఏళ్లు పూర్తిచేసుకోవటం ఎంతో గర్వించదగ్గ విషయమన్నారు. బిజెపి పార్టీ తరపున ముఖ్య అతిథులను ఆహ్వానిద్దామని భరోసా ఇచ్చారు. ఆయనను కలిసిన వారిలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు రవిశంకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ వి.కృష్ణ,ఉపాధ్యక్షులు జీనురాలసత్యం, సత్యం,సయ్యద్ ఇబ్రహీం, ఆకుల వెంకటేష్, శ్రీనివాస్ చారి, శ్రీహరి, సంతోష్, కార్య నిర్వహణ కార్యదర్శి కంచుకోట ఆనంద్‌లు ఉన్నారు.

# శతాబ్ది ఉత్సవాలకు నా పూర్తి సహకారం

**- మాజీ మంత్రి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు డా. సి లక్ష్మారెడ్డి**

**జడ్చర్ల, ఆగస్టు10 ,ప్రభాతవార్త:** బాదేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శతాబ్ది ఉత్సవాలకు తన పూర్తి సహకారం అందిస్తానని మాజీ మంత్రి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు డా సి లక్ష్మారెడ్డి అన్నారు.జడ్చర్లలోని తన నివాసంలో ఉత్సవాల కమిటీ సభ్యులు మాజీ మంత్రిని కలిసి ఆహ్వానాన్ని అందజేశారు. ఉత్సవాలకు తప్పనిసరి హాజరుకావాలని కోరారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ బాదేపల్లి హైస్కూల్‌కు వందేళ్ల చరిత్ర ఉందని, ఇక్కడ చదివిన వారు నేడు దేశ విదేశాల్లో వివిధ ఉన్నత స్థానాల్లో ఉన్నారని పేర్కొన్నారు. శతాబ్ది ఉత్సవాలు అద్భుతంగా వైభవంగా నిర్వహించాలని సూచించారు. తన వంతు సహకారం ఎప్పటికీ ఉంటుందని చెప్పారు. మాజీ మంత్రిని కలిసిన వారిలో ఉత్సవ కమిటీఅధ్యక్షుడు బాద్మి రవిశంకర్, సభ్యులు కృష్ణ, రమనా చార్యులు, సత్యం తదితరులు పాల్గొన్నారు.



మాజీ మంత్రితో ఉత్సవ కమిటీ సభ్యులు

# ఒక్కసారిగా పెరిగిన ధరలు

- ఆఫ్ సెంచరీ కొట్టిన టమాట
- పెరిగిన కూరగాయల ధరలతో సామాన్యులపై భారం



పచ్చిమిర్చి



టమాట

**దేవరకద్ర, ఆగస్టు 10 ప్రభాతవార్త:** ఇటీవల కూరగాయల రేట్లు ఒక్కసారిగా పెరిగిపోవడంతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కౌకుంట్ల మండల కేంద్రంలోని ఆదివారం మార్కెట్‌లో ఏ కూరగాయ రేటు చూసిన కిలో రూ. 50 కి తక్కువ లేదు. టమాట 50, పచ్చిమిర్చి 100, క్యాప్సికం చిక్కుడు 80,ఇలా కూరగాయల రేట్లు చూస్తేనే సామాన్యుడు వణికిపోతున్నాడు. కూరగాయల ధరలు ఒక్కసారిగా పెరిగిపోయాయి. మండుతున్న కూరగాయల ధరలు సామాన్య మధ్యతరగతి ప్రజలపై తీవ్ర ఆర్థిక భారం పడుతుంది. అసలే పనులు లేక ఆర్థికంగా ఇబ్బంది ఎదుర్కొంటున్న సమయంలో నిత్యవసర సరుకులైన కూరగాయల రేట్లు ఒక్కసారిగా పెరిగిపోవడంతో సామాన్యుడికి కష్టాలు పెరిగాయి. ఇటీవల కురిసిన వర్షాలకు కొంత మేరకు పంటలు నష్టం వాటిల్లింది. గతంలో పోల్చుకుంటే పంట విస్తీర్ణం తగ్గడం వర్షాలకు పంటలు నష్టపోవడం దీంతో మరోసారి కూరగాయల ధరలు కొండెక్కాయి. అందుబాటులో ఉండే దాదాపు అన్ని రకాల కూరగాయల ధరలు సెంచరీకి చేరువయయి అని చెప్పుకోవాలి. వారం రోజుల వ్యవధిలోనే కూరగాయలు కిలో పై పది రూపాయల పెరిగాయని, ముమ్ముందు మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయని వ్యాపారులు చెబుతున్నారు. 500 కొనుగోలు చేస్తే కనీసం రెండు మూడు రోజులకు సరిపోయే కూరగాయలు రావడం లేదంటూ కౌకుంట్ల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత సంవత్సరంతో పోల్చుకుంటే విస్తీర్ణం తగ్గడం మరోవైపు పంట నష్టం జరగడంతో పొరుగు రాష్ట్రాల నుంచి కూరగాయలను దిగుమతి చేసుకొని విక్రయిస్తుండడంతో కూడా ధరలు పెరగడానికి కారణం అవుతున్నాయి.

**అమాంతం పెరిగిన కూరగాయల ధరలు:** గత 10,15 రోజుల వ్యవధిలో కూరగాయల ధరలు ఒక్కసారిగా పెరిగిపోయాయి. ముందుతో పోల్చుకుంటే కిలో పది రూపాయల మేరకు పెరిగినట్లు తెలుస్తుంది. ప్రస్తుతం టమాటా 50 ఉండగా పచ్చిమిర్చి 100, క్యాప్సికం చిక్కుడు 80 లకు చేరింది. కౌకుంట్ల మార్కెట్ లో కూరగాయల ధరలు ఇలా ఉన్నాయి. టమాటా కిలో 50, పచ్చిమిర్చి 100, బీరకాయ 50, చిక్కుడు 80, దొండకాయ 50, కాకరకాయ, బెండకాయ 45, సొరకాయ 45,దోసకాయ 30, క్యారెట్ 50, బీట్రూట్ 35లుగా ఉన్నాయి. ఏరోజు కారోజు క్రమంగా ధరలు పెరుగుతుండడంతో సామాన్య మధ్యతరగతి ప్రజలకు ఆర్థికంగా భారం పడుతుంది. గత పది రోజుల క్రితం కిలో టమాట 30 ఉండగా, ప్రస్తుతం 50 చేరుకుంది. పచ్చిమిర్చి కిలో45 ఉండగా, ప్రస్తుతం 100 చేరుకుంది. అలాగే ఇంచుమించు అన్ని కూరగాయల పరిస్థితి ఇంతే.

**కూరగాయల ధరలు పెరగడం ఆర్థిక భారం: లక్ష్మి ,గృహిణి, కౌకుంట్ల**



గత నెల రోజుల నుండి కూరగాయల ధరలలో చాలా మార్పు వచ్చింది. రూ.30లు ఉన్న టమాటా 50 దాటింది. 30 రూపాయలు ఉన్న పచ్చిమిర్చి 100 రూపాయలు దాటింది. ప్రతిరోజు తప్పనిసరిగా అవసరమయ్యే కూరగాయల ధరలు రోజురోజుకు పెరుగుతుండడం వల్లమధ్యతరగతిపై భారం పడుతుంది. ఇటీవల కురిసిన వర్షాల ప్రభావంతో ధరలు పెరుగుతున్నాయి.అంటే రానున్న రోజులో మరింత పెరిగే అవకాశం ఉంది. దీంతో సామాన్య, మధ్యతరగతి, ప్రజల కు ఆర్థికంగా,భారంగా మారుతుంది. ఇప్పటికే అనేక రకాలుగా ఇబ్బందులుఉంటే ప్రస్తుతంకూరగాయలు, నిత్యవసరాల ధరలు పెరుగుతుండడంతో మధ్యతరగతి ప్రజలపై పెను భారమే.

# జూరాలకు స్వల్పంగా తగ్గిన వరద

**- 8గేట్లు ఎత్తి దిగువకు నీటి విడుదల**

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 10, ప్రభాతవార్త:** ఉమ్మడి జిల్లాలో గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు కాలువలు, చెరువులు అలుగు పారుతున్నాయి. కర్ణాటకలో కురుస్తున్న వర్షాల కారణంగా ఆల్మట్టి, నారాయణపూర్ జలాశయాలు నిండుకుండల్లా మారడంతో దీంతో ప్రాజెక్టు గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. దీంతో జూరాలకు వరద పెరుగుతున్నది. దీంతో 8గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు.మధ్యాహ్నం 12గంటలకు16గేట్ల ద్వారా, మధ్యాహ్నం 3గంటలకు 11గేట్ల ద్వారా దిగువకు విడుదల చేయగా సాయంత్రానికి స్వల్పంగా వరద తగ్గుముఖం పట్టడంతో 8గేట్లు ఎత్తి నీటిని విడుదల చేశారు. జలాశయానికి 90,000క్యూసెక్కుల ఇన్ ఫ్లో నమోదైంది. జూరాల పూర్తి సామర్థ్యం 9.657 టీఎంసీలు కాగా ప్రస్తుతం జూరాలలో 4.824టీఎంసీల నీటి నిల్వ ఉన్నది. పవర్‌హౌస్‌కు 32,399క్యూసెక్కులు, స్పిల్ వే ద్వారా 52,758క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. అదేవిధంగా కోయిల్ సాగర్ లిఫ్ట్ కు 315 క్యూసెక్కులు, కుడి కాలువకు 470క్యూసెక్కులు నీటిని విడుదల చేస్తున్నారు. జూరాల నుంచి 85,989క్యూసెక్కుల అవుట్ ఫ్లో నమోదయింది.

**880అడుగులకు చేరిన శ్రీశైలం :** శ్రీశైలం జలాశయానికి సుంకేసుల, జూరాల డ్యాంల నుంచి వరద వచ్చి చేరుతున్నది. దీంతో శ్రీశైలం డ్యాం నిండుకుండను తలపిస్తున్నది. శ్రీశైలానికి జూరాల పవర్‌హౌజ్ ద్వారా 29,829క్యూసెక్కులు, స్పిల్ వే ద్వారా 1,06,024క్యూసెక్కులు, సుంకేసుల నుంచి 66,752క్యూసెక్కుల వరద జలాశయానికి చేరుకుంటున్నది. డ్యాం నుంచి 2,03,730క్యూసెక్కులు దిగువకు విడుదలవుతున్నాయి. డ్యాం పూర్తి స్థాయి నీటి మట్టం 885 అడుగులకుగానూ 880అడుగులకు చేరగా, 215.8070 టీఎంసీలకు గానూ ప్రస్తుతం 188.5754టీఎంసీలకు చేరింది. విద్యుత్ ఉత్పత్తి కోసం 65,824 క్యూసెక్కులు విడుదల చేయగా కుడి,ఎడమ జల విద్యుత్ కేంద్రాల వద్ద విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతున్నది.

# వనపర్తిపై 'మేఘా' మార్క్

(మొదటి పేజీ తరువాయి)



(ఫైల్)

**ఇందిరమ్మ ఇంటికి పట్టు వస్త్రాలు:** ఇల్లు లేని నిరుపేదలకు రాష్ట్రవ్యాప్తంగా ఇండ్లు నిర్మించి ఇచ్చే కార్యక్రమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టగా, ఆ ఇండ్ల గృహప్రవేశాలకు వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి పట్టు వస్త్రాలు సమర్పిస్తూ స్వయంగా హాజరై వారి స్వొంతింటి కల నెరవేర్చి వారి కళ్ళల్లో ఆనందాన్ని చూస్తున్నారు. వనపర్తి నియోజకవర్గం లో 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా ప్రతి ఇంటి లబ్ధిదారునికి గృహప్రవేశానికి వెళ్లి పట్టు వస్త్రాలు సమర్పించే కార్యక్రమాన్ని ఆయన భుజాన వేసుకున్నారు. తన సొంత నిధులతో పేదలను ఆదుకుంటున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి ని పలువురు ప్రశంసిస్తున్నారు.

**రూ.879.80 కోట్లతో అభివృద్ధి పనులు:** తాను ఎమ్మెల్యే అయిన కొంత వ్యవధిలోనే వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో వివిధ అభివృద్ధి పనులకు ఏర్పాటు చేసిన శిలాఫలకాలకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఇటీవలె శంకుస్థాపనలు చేశారు.పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రం మరియు మండలములలో రూ. 40 కోట్లతో బీటీ రోడ్లనిర్మాణ పనులకు, నూతనప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణానికి రూ. 510 కోట్లు, నూతన ఐటీ టవర్ భవన నిర్మాణానికి 22 కోట్లు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణాలకు రూ. 47.50 కోట్లు, యంగ్ ఇండియాఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలనిర్మాణానికి రూ.200 కోట్లు, 30పడకల ఆస్పత్రి భావనము (పెప్బేర్) నిర్మా ణపు పనులకు రూ.11.20 కోట్లు, శ్రీరంగాపూర్ ఆలయానికి పర్యాటకంగా అభివృద్ధి పరిచేందుకు 1.5కోట్లు, రూ.35 కోట్ల వ్యయంతో సి.ఆర్.ఆర్. రోడ్ల పనులు, వనపర్తి నియోజకవర్గంలో గిరిజన ఆవాసాల అభివృద్ధి పనులకు రూ. 12.60 కోట్ల రూపా యల వ్యయంతో చేపట్టనున్న పనులకు ముఖ్య మంత్రి శంకు స్థాపనలు చేశారు. దీనితోపాటు కాసిం నగర్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం సమగ్ర సర్వేపనులకు కూడాశంకుస్థాపన చేశారు.ఈ పనులను వేగవంతంగా పూర్తి చేసేందుకు ఎమ్మెల్యే మెగా రెడ్డి కృషి చేస్తున్నారు.



(ఫైల్)



(ఫైల్)

# రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలి

**■ రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి**

**ఆత్మకూర్ ఆగస్టు 10, ప్రభాతవార్త:** ఆత్మకూరు మార్కెట్ కమిటీ నూతన చైర్మన్గా పదవీ బాధ్యతలు స్వీకరించిన మహ మ్మద్ రహమతుల్లా రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి రైతు సమస్యలు పరిష్కరించేందుకు చొరవ చూపాలని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి సూచించారు. ఈ మేరకు ఆదివారం రోజు ఆత్మకూర్ పట్టణంలోని మార్కెట్ యార్డ్ ఆవరణలో మార్కెట్ చైర్మన్ రహమతుల్లాను చిన్నారెడ్డి ప్రత్యేకంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయడమే కాకుండా సన్న రకానికి 500 రూపాయలు బోనస్ చెల్లిస్తున్న విషయాన్ని గ్రామీణ ప్రాంత రైతులకు తెలియజేసేందుకు ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గడచిన పది సంవత్సరాలుగా రైతులకు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం మూలంగా నిరాఘాటంగా రైతు ఆత్మ హత్యలు కొనసాగాయని ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో రైతుకు చేదోడు వాదోడుగా ఉండి ఎల్లవేళలా రైతులను ఆదుకు నేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చర్యలు తీసుకుం టున్నట్లుగా ఆయన తెలిపారు. ఆత్మకూరు మార్కెట్ యార్డు పూర్వవైభవం కొనసాగించేందుకు రాష్ట్ర మంత్రి వాకిడి శ్రీహరి అండదండలతో నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన రహ మతుల్లా ఎల్లవేళలా కృషి చేయాలని తద్వారా రైతులతో స్నేహ భావం కలిగి ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి యాదయ్య వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వరప్రసాద్ స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు తులసిరాజు యాదవ్‌పరమేష్ నల్గొండ శ్రీనివాసులు తదిత రులతో పాటుగా పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



ఆత్మకూరు మార్కెట్ కమిటీ చైర్మన్ సన్మానిస్తున్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి

# కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకులు

**- కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి**

**జడ్చర్ల, ఆగస్టు 10, ప్రభాతవార్త :** జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై జడ్చర్ల మండలం వల్లూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు గొడుగు చెన్నయ్య,రాందాస్, శ్రీకాంత్,కనకయ్య, భాస్కర్, సైదులు జడ్చెర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.వారికి ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి అన్నారు.



పార్టీలో చేరిన నాయకులతో ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి



# కిక్కిరిసిన బస్టాండ్లు..

**- పల్లెల నుంచి పట్టణాలకు తరలిన ప్రయాణికులు**

**మహబూబ్‌నగర్ ఫొటోగ్రాఫర్, ఆగస్టు10 ,ప్రభాతవార్త:** ఆర్టీసీ బస్టాండ్లు అన్ని రద్దీగా మారాయి. రహదారులన్నీ ట్రాఫిక్ జామ్ అయ్యాయి. రెండు రోజుల సెలవు దినం.. కావడంతోపాటు రాఖీ పండుగ ఉండడంతో పట్టణాల నుంచి పల్లెలకు తిరుగుపయనమయ్యారు. అధికారుల అంచనాలకు మించి రద్దీ ఎక్కువ కావడంతో ఉమ్మడి జిల్లాకు అధికారులు 180 ప్రత్యేక బస్సులను కేటాయించారు. సోమవారం మధ్యాహ్నం వరకు రద్దీ తక్కువయ్యే అవకాశం ఉందని ప్రయాణికులకు సరిపడా బస్సులను నడిపించినట్లు ఆర్ఎం సంతోష్‌కుమార్ తెలిపారు.